నిష్పాక్షిక వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ | ఆదివారం | 29-08-2021 | సంపుటి : 17 | సంచిక : 125 | పేజీలు : 10 | రూ॥ 5.00

## 24 గంటల్లో 325 కొత్త కేసులు



**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణలో గడిచిన 24 గంటల్లో 78,787 కరోనా పరీక్షలు నిర్వహించగా.. 325 కొత్త కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన పాజిటివ్ కేసులు 6,57,119కి చేరింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బులెటిన్ విడుదల చేసింది. 24 గంటల వ్యవధిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో ఇప్పటివరకు రాష్ట్రంలో మృతిచెందిన వారి సంఖ్య 3,869కి చేరింది. ఒక్కరోజు వ్యవధిలో 424 మంది కోలుకోవడం ద్వారా రాష్ట్రంలో కోలుకున్న వారి సంఖ్య 6,47,185కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 6,065 యాక్టివ్ కేసులున్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది.

## భోదనపై పిటీషన్ దాఖలు



**హైదరాబాద్,నేటిధాత్రి:** సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే విద్యా సంస్థల్లో ప్రత్యక్ష బోధనపై ప్రైవేట్ టీచర్ బాలకృష్ణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ క్లాసులకూ ప్రత్యక్ష బోధన ఆందోళనకరమని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. కరోనా మూడో దశ హెచ్చరికల నేపథ్యంలో ప్రత్యక్ష బోధ న సరికాదన్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులను నిలిపివేయాలని పిటిష న్‌లో పేర్కొన్నారు. ఈ వ్యాజ్యంపై ఈ నెల 31న హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రామచంద్రరావు నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టనుంది.

# ఒక్కొక్కటిగా వెలుగులోకి

# బొంతు అక్రమాలు







- రెవిన్యూ శాఖ సిఎం చేతిలో వుండడమే బొంతుకు వరమా..?
- నన్ను ముట్టుకునే శక్తి ఎవరికుంది...?
- అన్యాయం జరుగుతోందంటూ శ్రీదేవి వ్యాఖ్యలు?
- అసైన్డ్ భూమి ఆక్రమిస్తే తప్పు కాదా?
- నాదాక వస్తే నాదారి నేను చూసుకుంటా
- సీఎస్‌కు పిర్యాధులున్నా, ఎందుకు స్పందించడం లేదు?
- బొంతు అక్రమాలపై పార్టీలో జోరుగా సాగుతున్న చర్చ



కట్టా రాఘవేంద్రరావు
చీఫ్ ఎడిటర్ (విష్లేషణ కర్త)
8297779999,9908658888

**హైదరాబాద్,నేటిధాత్రి:** పదవులు రాక పార్టీలో ఇంకా ఎదురు చూపులు చూస్తున్నవారు అలా వుంటే, కొందరు పదవుల మీద పదవులు పొందుతున్నారు. పోగేసుకోవాల్సిందంతా పోగేసుకుంటున్నారు. అమాయకుల భూములు లాక్కొంటున్నారు. అసైన్డ్ భూముల్లో అప్పార్టుమెంట్లు కడుతున్నారు. వడ్డించేవారు మనవాడైతే కూర గిన్నె మొత్తం ఖతం చేసినట్లే వుంది కొందరి వ్యవహారం. అందులో ముందువరసులో బొంతు రామ్మోహన్ వున్నట్లు పార్టీలో చాలా మంది చర్చించుకుంటున్నారు.మొన్నటిదాకా రామ్మోహన్ మేయర్. ఇప్పుడు ఆయన సతీమణి శ్రీదేవి కార్పోరేటర్. అయినా పదువుల ఆశ తగ్గలేదు. అసంతృప్తికి లోటు లేదు. అని పార్టీలో చర్చించుకుంటున్నారు. తప్పు చేస్తే తన వాళ్లైనా సరే ఉపేక్షించేది లేదని చెప్పిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు గతంలో మేయర్ హోదాలో, ఇప్పుడు ఆయన సతీమణి కార్పోరేటర్ హోదాలో చేస్తున్న అక్రమాలకు అడ్డూ అదుపూ లేకుండపోతోందన్న విమర్శలు అనేకం వినిపిస్తున్నాయి. ఓ వైపు తనకు మళ్లీ మేయర్ కావాలని కొట్లాడి, తన భార్యను కార్పోరేటర్‌గా గెపించుకున్నారు. కాని పార్టీ పెద్దలు అందుకు అంగీకరించలేదు. దాంతో తనకు పార్టీ అన్యాయం చేసిందంటూ బొంతు తెగ ప్రచారం చేసుకుంటున్నట్లు కూడా సమాచారం. ముందే చెబితే తన భార్యను పోటీలోకే దింపేవాడిని కాదని బొంతు రామ్మోహన్ అంటున్నాడట. ఏ కార్పోరేటర్ ఖర్చుపెట్టనంత ఖర్చుపెట్టి గెలిపించుకుంటే తనకు తీరని అన్యాయం జరిగిందని పార్టీకి శాపనార్థాలు పెడుతున్నారట. ఇదిలా వుంటే అంది వచ్చిన కాడికి దోచుకుంటూ, పర్మిషన్లు ఇవ్వలేని, ఇవ్వకూడని స్థలాలకు కూడా అనుమతులిప్పిస్తూ సంపాదిస్తూనే, పార్టీని దుమ్మెత్తిపోస్తున్నాడట. అయినా పార్టీ పెద్దలకు ఈ సమచారం చేరడం లేదా? అటు ప్రభుత్వాన్ని మోసం చేసి, అసైన్డ్ భూమి 2వేల గజాల్లో అప్పార్టుమెంటు నిర్మిస్తున్నారు. తమను మోసం చేసిన మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తన తన భార్య శ్రీదేవి పేరు మీద అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు ఆధారాలు వున్నా ఎందుకు స్పందిచడం లేదని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఇప్పటికే రెవిన్యూకు సంబంధించిన అన్ని శాఖలకు రిజిస్టర్ పోస్టుల్లో అనేక పిర్యాధులు అందాయి. అయినా ఎవరూ ఎందుకు స్పందించడం లేదు.

### రెవిన్యూ శాఖ సిఎం చేతిలో వుండడమే బొంతుకు వరమా?

అదృష్టం వుంటే తేనె తుట్టే పెడుతుందని సామెత. ఇక్కడ బొంతుకు ఎన్ని భూ అక్రమాలు చేసినట్లు పిర్యాధులు అందుతున్నాయి. మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయినా ఎక్కడా అధికారులు స్పందించడం లేదు. రెవిన్యూ శాఖ ముఖ్యమంత్రి కేసిఆర్ చూస్తుండడమే అందుకు కారణం అని పార్టీ నేతలే అంటున్నారు. రాష్ట్ర సమస్యలతోపాటు, ఉప ఎన్నికలు కొత్త రెవిన్యూ చట్టం, రిజిస్ట్రేషన్ల చట్టం వీటిని రివ్యూలు చేసుకుంటూ, వాటిలో లోపాలు లేకుండా నిత్యం సిఎం బిజిగా వుంటున్నారు. దాంతో బొంతుపై వస్తున్న పిర్యాధులు మరుగున పడుతున్నాయి. ఈ విషయాలు చీఫ్ సెక్రెటరీతోపాటు, కమీషనర్ స్థాయి అధికారులు సిఎం వద్ద ప్రస్తావించేందుకు ముందు వెనకాడుతున్నారట. ఇదే బొంతుకు వరంగా మారిందని పార్టీలో చర్చించుకుంటున్నారు. ఎప్పుడో అప్పుడు బొంతు పాపాలా పుట్ట పగలకపోదు అన్న మాటలే పార్టీలో వినిపిస్తున్నాయి. బొంతు గతంలో మేయర్ పదవిని అడ్డం పెట్టుకొని, ఇప్పుడు పార్టీని అడ్డం పెట్టుకొని సాగిస్తున్న అక్రమాలు ముఖ్యమంత్రి దాకా చేరడం లేదు. ఇదే బొంతుకు కలిసొస్తుందట.

### నన్ను ముట్టుకునే శక్తి ఎవరికుంది...?

నన్ను టచ్ చేసే శక్తి పార్టీలో ఎవరికీ లేదు. అంటూ బొంతు పెద్దపెద్ద మాటలే మాట్లాడుతున్నట్లు పార్టీ నేతలే అంటున్నారు. పార్టీకి తాను చేసిన సేవ ముందు, పార్టీ తనకిచ్చింది చాలా తక్కువని అంటారట. గతంలో ఇచ్చిన హామీ మేరకే 2018లో ఎమ్మెల్యే టికెట్ అడగడం జరిగింది. అదీ అందలేదు. సరే రెండోసారి మేయర్ ఇస్తామని చెప్పారు. దాంతో తాను సరే అని ఊరుకున్నాను. ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామన్నారు. కాని అదీ జరగలేదు. తిరిగి మేయర్ ఇస్తారని అనుకొని, ఎంతో ఖర్చు చేసి తన సతీమణిని గెలిపించుకున్నాను. ఏమైంది? మళ్లీ మాట మారింది. తన కుటుంబానికి అందాల్సిన పదవి మళ్లీ చేజారింది? ఇది న్యాయమా? అంటూ పార్టీ నేతలతో అసహనం వ్యక్తం చేస్తుంటారట. బొంతు చెప్పే మాటలు వినే నేతలు అలా వింటూ, ఇలా వదిలేస్తున్నారట. ఎంత చేసినా తృప్తి లేని నాయకులకు పార్టీ ఎంతిచ్చినా ఇంతే...అంటూ మనసులో గొనుక్కుంటున్నారట. తెల్లారి లేస్తే ప్రగతి భవన్‌లో కనిపించడం, ఎప్పుడూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు, మంత్రి కేటిఆర్‌తో సన్నిహితంగా వున్నట్లు వుండే బొంతుపై పిర్యాధులు చేయాలంటే నాయకులు కూడా వెనుకడుగు వేస్తున్నారట. ఇది కూడా బొంతు రామ్మోహన్‌కు ఆడింది ఆట పాడింది పాటగా మారినట్లు పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

### తనకు అన్యాయం జరుగుతోందంటూ శ్రీదేవి వ్యాఖ్యలు?

ఉప్పల్ నియోజకవర్గాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలి. అక్కడ పెత్తనం చేయాలి. ప్రస్తుతం ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని డమ్మీని చేయాలి. అన్నది బొంతు రామ్మోహన్ స్కెచ్. అందుకే కార్పోరేటర్ శ్రీదేవి ఎమ్మెల్యే మీద ఆ మధ్య అనేక ఆరోపణలు చేశారు. తనకు ఎమ్మెల్యే ప్రాధాన్యతనివ్వడం లేదని బోరున విలపించినంత పనిచేసింది. సానుభూతి రాజకీయం చేయాలని చూసింది. ఇదిలా వుంటే ఎలాగైనా ఉప్పల్‌లో పాగా వేయాలంటే బేతిపై బలమైన ఆరోపణలు రావడం కోసం ప్రయత్నాలు చేస్తూనే వున్నారట. ఇందులో భాగంగా ఆ మధ్య కాప్రాలోని 90 ఎకరాల వివాదాన్ని తెరమీదకు తేవడంలో బొంతుపాత్రపై ఎమ్మెల్యే ఆరా తీసినట్లు కూడా సమాచారం. ఎందుకంటే భూముల విషయంలో సమగ్రమైన సమాచారం తెప్పించుకోగలిగే శక్తి వుండేది ఒక్క మేయర్‌కే. అందుకే తన మీద బట్ట కాల్చి మీదేసి, తనను అబాసుపాలు ఎవరు చేస్తున్నారో తనకు పూర్తిగా తెలుసని బేతి సుభాష్‌రెడ్డి ఎప్పుడైతే ప్రకటించారో అప్పటినుంచి బొంతు శ్రీదేవి సైలెంటు అయ్యారని అంటున్నారు.

### అసైన్డ్ భూమి ఆక్రమిస్తే తప్పు కాదా?

ప్రభుత్వ భూమిని కాపాడేందుకు ప్రయత్నించినట్లు చెప్పిన బేతి సుభాష్‌రెడ్డిపై ఆరోపణలకు పరోక్ష కారణమైనట్లు చెప్పుకుంటున్న బొంతు రామ్మోహన్ తాను లాక్కున్న అసైన్డ్ ల్యాండ్ అక్రమం కాదా? అది అసైన్డ్ ల్యాండ్ కాదని చెప్పగలిగే శక్తి బొంతుకు వుందా? తనపై ఆరోపణలు వస్తే వెంటనే ఎమ్మెల్యే స్పందించారు. తన సచ్చీలతను నిరూపించుకున్నారు. మరి బొంతు ఎందుకు నోరు మెదపడంలేదు? చాటుమాటుగా పార్టీని బ్లాక్‌మెయిల్‌చేసే వ్యాఖ్యలు ఎందుకు చేస్తున్నారన్నదానిపై ఎప్పుడో అప్పడు తెరమీదకు రాకపోతుందా? అని అంటున్నారు.

### నాదాక వస్తే నాదారి నేను చూసుకుంటా

ప్రాంతీయ పార్టీలలో ఎదగాల్సినంత ఎత్తు ఎవరూ ఎగలేరు. ప్రతి చిన్న విషయంలో వివాదాలు ముసురుకుంటూ రాకీయాలు చేయలేరు. తాను పార్టీకి చేసినసేవలో పార్టీ తనకు పదో వంతు కూడా చేయలేదు. ఇలాంటి సమయంలో ఏదైనా తనపై చర్య అన్న పదం వినపడినా సరే...నా దారి నేను చూసుకుంటా..నని బొంతు పార్టీ నేతలతో అన్నట్లు విశ్వసనీయ సమాచారం. వేం బతుకొద్దా...మేం సంపాదించుకోవద్దా?..అంటూ కూడా అన్నట్లు తెలుస్తోంది. ఎంత కాలమున్నా, ఊడిగం చేయడమే మిగులుతుంది. పరిస్థితులు కూడా అంతగా బాగా ఏమీ లేవు. ముందు జాగ్రత్తలు ఎంతో ముఖ్యమన్నట్లుగా మాట్లాడుతున్నట్లు సమాచారం. అయినా ఇప్పుడున్న పరిస్థితుల్లో హుజూరాబాద్‌తోపాటు, తెచ్చిపెట్టుకున్న లేని పోని తలనొప్పితోనే ఈ పుణ్యకాలం గడిచిపోతుంది. అని తన అప్పార్టుమెంటు మీద ఇసుక రవ్వ కూడా ఎవరూ కదల్చలేరని బొంతు అంటున్నారట.

### సివిస్‌కు పిర్యాధులున్నా, ఎందుకు స్పందించడం లేదు?

సహజంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి వచ్చిన సమస్యలపై స్పందన అనేది అత్యంత కీలమైంది. మరి బొంతు రామ్మోహన్ మీద వస్తున్న పిర్యాధులు సక్రమం కాదా? లేక పిర్యాధుదారులదే అబద్ధమా? అసలు బొంతు శ్రీదేవి పేరు మీద జరుగుతున్న అప్పార్టుమెంటు నిర్మాణం సక్రమమేనా...తేల్చాల్సిన బాధ్యత సిఎస్ మీద లేదా? ఆయన ఎందుకు స్పందిచడం లేదో పార్టీలో ఎవరికీ అర్థం కావడంలేదని సీనియర్ నాయకులు కూడా చర్చించుకుంటున్నారట.

## ఎడేండ్లలో దళితులు గుర్తు రాలేదా



**ఆదిలాబాద్,నేటిధాత్రి:** కరీంనగర్ పర్యటనలో దళితుల కోసం చివరి రక్తపుబొట్టు వరకు పోరాడుతానని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్, గత ఏడేళ్ల పాలనలో దళితులకు ఏమి చేశారో చెప్పాలని బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. కేసీఆర్ దళితులకు మూడు ఎకరాల భూమి ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. హుజూరాబాద్ ఎన్నికల్లో గెలవడానికే ప్రతీ ఇంటికి గొర్రెలు, బర్రెలు ఇచ్చి అందరినీ బక్రాలు చేస్తున్నారని తెలిపారు. ఎంతో కష్టపడి అటవీ భూముల్లో సాగు చేసుకుంటన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వడం లేదని తప్పుబట్టారు. ఉట్నూర్‌లో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆగమేఘాల మీద మంత్రి మల్లారెడ్డికి యూనివర్సిటీని అప్పగించారని ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు.

# పేదల ఆత్మగౌరవ ప్రతీక



- కొత్త , పాత లేకుండా అభివృద్ధి
- కాలనీలో సకల సౌకర్యాలు ఏర్పాటు
- ప్రవేటు బిల్డర్ కట్టుంటే ఒక్కో ఇల్లు రూ. 50 నుండి రూ. 60 లక్షలయ్యేవి
- పిల్లిగుడిసెల బస్తీలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను ప్రారంభించిన మంత్రి కేటిఆర్

**హైదరాబాద్,నేటిధాత్రి:** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని రంగాల్లో బహుముఖమైన అభివృద్ధి జరుగుతోందని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. పాత, కొత్త నగరం అనే తేడా లేకుండా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. మలక్‌పేట నియోజకవర్గంలోని పిల్లిగుడిసెలు బస్తీలో నూతనంగా నిర్మించిన 288 డబుల్ బెడ్రూం ఇండ్లను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగిస్తూ.. డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో ఆయా ప్రతిపాదనలతో స్థానిక ఎమ్మెల్యే బలాల ఎన్నోసార్లు సీఎం కేసీఆర్‌ను కలిసి విన్నవించారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, రహదారుల విస్తరణ, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వీటన్నింటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. జంగంమెట్, బండ్లగూడ, ఫారూఖ్‌నగర్‌లో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం వేగవంతం చేసి పేద ప్రజలకు అందజేస్తామన్నారు. పిల్లిగుడిసెల బస్తీలో ఒకప్పుడు మంచినీళ్ల గోస ఉండేది. డ్రైనేజీ సరిగా లేక ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు ఆ ఇబ్బందులు లేవు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

ఈ చౌరస్తాలో ఒక వేళ ప్రయివేటు బిల్డర్ ఇల్లు కట్టి ఉంటే.. ఒక్కో ఇల్లు రూ. 50 నుంచి రూ. 60 లక్షల వరకు ఖరీదు చేసి ఉండేవి. కానీ సీఎం కేసీఆర్ నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో ఉచితంగా ఇండ్లు కట్టించి ఇస్తున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా.. పనులు చేస్తున్నాం. ఇది ఇల్లు కాదు.. పేద వాడి ఆత్మగౌరవానికి ప్రతీక. సర్వహంగులతో ఈ ఇండ్లను నిర్మించాం. 19 షాపులను ఏర్పాటు చేశాం అని కేటీఆర్ తెలిపారు.

### చంచల్‌గూడ జైలు తరలింపు అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా..

చంచల్‌గూడ జైలును ఇక్కడి నుంచి తరలించాలని స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ఓవైసీ విజ్ఞప్తి చేశారు అని కేటీఆర్ తెలిపారు. 34 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చంచల్‌గూడ జైలును తరలించి.. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇండ్లు కానీ, ఐటీ పార్కు కానీ, విద్యాసంస్థలు కానీ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అభివృద్ధి విషయంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కిపోదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఉస్మానియా ఆస్పత్రికి కొత్త బిల్డింగ్ కట్టాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. 70 ఏండ్లలో గాంధీ, ఉస్మానియా, నిమ్స్ మాత్రమే కట్టారు. కానీ కేసీఆర్ సీఎం అయిన తర్వాత ఆస్పత్రులను బలోపేతం చేశామన్నారు. నగరంలో నాలుగు టిమ్స్ ను నిర్మించబోతున్నారు. గచ్చిబౌలిలో టిమ్స్‌ను ఏర్పాటు చేశారు. సనత్ నగర్, అల్వాల్, గడ్డి అన్నారంలో మరో మూడు టిమ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మూడింటికి త్వరలోనే శంకుస్థాపన చేసి.. రాబోయే రెండు, మూడేండ్లలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఉస్మానియా ఆస్పత్రి శిథిలావస్థలో ఉన్న విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తాం అని కేటీఆర్ తెలిపారు.

## కేసిఆర్ దత్తత గ్రామాల్లో కనిపించని అభివృద్ధి



**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో దళితులకు కేటాయించిన రూ. 65వేల కోట్ల నిధులు ఖర్చు చేయలేదని.. ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేందుకే కాంగ్రెస్ పార్టీ దళిత, గిరిజన ఆత్మగౌరవ దండోరా సభలు చేపట్టినట్లు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి తెలిపారు. హైదరాబాద్‌లో మల్లు రవి మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ దత్తత గ్రామాల్లోనే అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. సీఎం దత్తత తీసుకున్న గ్రామాలన్నీ మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోకి వస్తాయన్నారు. ఈ గ్రామాల్లో అభివృద్ధి ఎందుకు జరగడం లేదో సమాధానం చెప్పాల్సిన మల్లారెడ్డి వీధి రౌడీలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. మల్లారెడ్డి మాటలను మంత్రి కేటీఆర్ సమర్థించడం సిగ్గుచేటన్నారు. దళితుల సాధికారత, అభివృద్ధి కోసం చివరి రక్తపుబొట్టు వరకు పోరాడతానని చెబుతున్న సీఎం కేసీఆర్.. గతంలో దళిత వ్యక్తిని సీఎం చేస్తానని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు.

నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ ఆదివారం 29-08-2021 సంపుటి : 17 సంచిక : 125 పేజీ : 2 రూ॥ 5.00

## ఇంగ్లాండ్ ఘనవిజయం



**డెస్క్,నేటిధాత్రి:** ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో టెస్టులో టీమ్‌ఇండియా ఓటమిపాలైంది. రెండో ఇన్నింగ్స్‌లో 278 పరుగులకే ఆలౌటైంది. దాంతో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 76 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ క్రమంలోనే సిరీస్‌ను 1-1తో సమం చేసింది. 212/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో శనివారం నాలుగో రోజు ఆట ప్రారంభించిన భారత్ తొలి సెషన్‌లోనే మిగతా ఎనిమిది వికెట్లు కోల్పోయింది. భారత బ్యాట్స్‌మెన్ ఏ దశలోనూ కనీస పోరాటం చేయలేదు. మ్యాచ్ ప్రారంభమైన పది నిమిషాల నుంచే వికెట్ల పతనం మొదలైంది. రాబిన్‌సన్ 5 వికెట్లతో రెచ్చిపోయి బ్యాట్స్‌మెన్‌ను ముప్పుతిప్పలు పెట్టాడు. దాంతో టీమ్‌ఇండియా బ్యాట్స్‌మెన్ ఎప్పటిలాగే ఆఫ్‌సైడ్ బంతులను తప్పుడు అంచనా వేస్తూ వికెట్ల వెనుక క్యాచ్‌లు సమర్పించుకున్నారు.

## రేవంతుకు సమన్లు



**హైదరాబాద్,నేటిధాత్రి:** ఓటుకు నోటు కేసులో ఈడీ కోర్టు విచారణ జరిపింది. ఓటుకు నోటు కేసులో ఈడీ చార్జిషీట్‌ను విచారణకు కోర్టు స్వీకరించింది. రేవంత్‌రెడ్డికి నాంపల్లి కోర్టు నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 4న కోర్టు విచారణకు హాజరు కావాలని రేవంత్‌రెడ్డిని కోర్టు ఆదేశించింది. సండ్ర వెంకటవీరయ్య సహా మిగతా నిందితులకు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది.

# కేసీఆర్ మోసాల పాలన

### ప్రజా సంగ్రామ యాత్రతో రాజకీయాల్లో పెనుమార్పులు



- అమరుల,ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా కేసీఆర్ పాలన
- తెరాస పాలనతో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు
- మాటలతో మభ్య పెడుతూ పబ్బం గడుపుతున్నరు
- దళిత బంధుతో దళితులను ..గొర్రెలు, బర్రెలతో బీసీలను మోసం చేసేందుకు కుట్ర
- ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు ఎందుకు కల్పించలే
- పాతబస్తీ వదిలెల్లిన హిందువులు తిరిగి రండని పిలుపు
- ప్రజా సంగ్రామ యాత్ర ప్రారంభ సభలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో విశ్వాసం, ఆత్మస్థైర్యం కల్పించేందుకే ప్రజా సంగ్రామ యాత్ర చేపడుతున్నట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. రాష్ట్రంలో రాజకీయ మార్పునకు ఈ యాత్ర వేదిక కానుందని చెప్పారు. పాతబస్తీలోని భాగ్యలక్ష్మి అమ్మవారిని సందర్శించిన అనంతరం ప్రజా సంగ్రామ యాత్ర పేరిట చేపట్టిన పాదయాత్రను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చార్మినార్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బండి సంజయ్ మాట్లాడారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, డీకే అరుణ, లక్ష్మణ్, విజయశాంతి తదితరులు ఈ సభలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1400 మంది బలిదానాలు చేశారు. అమరుల ఆకాంక్షలకు, ఆశయాలకు భిన్నంగా రాష్ట్రంలో ఒక్క కుటుంబమే పాలన సాగిస్తోంది. సీఎం కేసీఆర్ హయాంలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు. మాటలతో మభ్యపెడుతూ కేసీఆర్ పబ్బం గడుపుతున్నారు. రైతుల ందరికీ ఉచిత యూరియా ఇస్తానని చెప్పి రైతులను మోసం చేశారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి అంటూ నిరుద్యోగ యువకులను మోసగించారు. ఏడెనిమిది ఏళ్లు దాటినా ఇంత వరకు వాటి గురించి పట్టించుకోలేదు. ఒక్కో నిరుద్యోగికి లక్ష చొప్పున కేసీఆర్ ప్రభుత్వం బాకీ ఉంది. దళితులకు మూడెకరాల భూమి, దళితుడిని సీఎం చేస్తానన్న హామీని సీఎం కేసీఆర్ అటకెక్కించారు. 'దళిత బంధు' పేరుతో దళితులను.. గొర్రెలు, బర్రెలంటూ బీసీలను వంచిస్తున్నారు" అని బండి సంజయ్ అన్నారు. ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణను ఆత్మహత్యల తెలంగాణంగా మార్చారని దుయ్యబట్టారు. పాతబస్తీలో ఉన్న ఎంఐఎం ఆగడాలను తట్టుకుని హిందువులు జీవిస్తున్నారని, పాతబస్తీని ఇదివరకే వదిలి వెళ్లిన హిందువులంతా తిరిగి రావాలని సంజయ్ పిలుపునిచ్చారు.

# తెలుగును కాపాడుకోవాలి



- ఉద్యమ స్థాయిలో భాషావేత్తలు కృషి చేయాలి
- అమ్మభాషలో మాట్లాడడం గౌరవంగా భావించాలి
- పరాయిభాష మోజులో పడి మాతృభాష మరవోద్దు
- కాలానుగుణంగా భాషలో మార్పులు రావాలి
- సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ

**దిల్లీ ,నేటిధాత్రి:** తెలుగు భాషను కాపాడుకునేందుకు ఉద్యమస్థాయిలో భాషావేత్తలు కృషి చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ పిలుపునిచ్చారు. 'వీధి అరుగు- దక్షిణాఫ్రికా తెలుగు సంఘం' సంయుక్తంగా నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ సదస్సులో ఆయన వర్చువల్ గా పాల్గొన్నారు. మాతృభాష లేనిదే మనిషికి మనుగడ లేదన్న సీజేఐ ...ప్రతి ఒక్కరూ అమ్మభాషను మాట్లాడడం ఓ గౌరవంగా భావించాలని పిలుపునిచ్చారు. ఆంగ్లం మోజులో పడి తెలుగు భాషను నిర్లక్ష్యం చేయడం తగదని చెప్పారు. కాలానుగుణంగా భాషలో మార్పు రాకపోతే ఆ భాష, సంస్కృతి పతనమైన ఘటనలు ఎన్నో ఉన్నాయి. చైతన్యవంతమైన తెలుగు సమాజం తమ సుదీర్ఘ చరిత్రలో నేటి వరకు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు భాషలో దిద్దుబాట్లు, సర్దుబాట్లు చేసుకుంటూ మనుగడ కొనసాగించగలుగుతోంది. సంక్లిష్ట వచనా ప్రక్రియ నుంచి సరళమైన ప్రక్రియలోకి మహాప్రస్థానం సాగింది. ఈ ప్రస్థానంలో ముందు చూపుతో, తగు మార్పులతో ప్రగతిశీలకంగా భాషను మలచినటువంటి యుగపురుషులలో గిడుగు రామ్మూర్తి పంతులుగారు అగ్రగణ్యులు. సమకాలీకులైన గురజాడ వెంకటఅప్పారావుగారు, కందుకూరి వీరేశలింగం పంతులుగారు, గిడుగు రామ్మూర్తి త్రయం సాహితీ, సామాజిక సంస్కరణలతో తెలుగు భాషను సామాన్య ప్రజల భాషగా మలిచారు. స్వాతంత్ర్యం సిద్ధించాక తెలుగు భాషలో తెలుగుదనాన్ని మళ్లీ ఎంతో చాకచక్యంగా ఉపయోగించి తెలుగు ప్రజలను ఆలోచింపజేసి వారి అభిమానాన్ని చూరగొన్న ఘట్టం మాతరం వారందరం చూడగలిగాం" అని జస్టిస్ ఎన్వీ రమణ వివరించారు. నందమూరి తారక రామారావు అగ్రశ్రేణి సినీనటుడిగా వెలుగొందడం వలనే ఆయన సులువుగా అధికారంలోకి రాగలిగారని సాధారణంగా అందరూ అభిప్రాయపడుతుంటారు. ఆనాటి రాజకీయ పరిస్థితులు ఆయనకు కచ్చితంగా అనుకూలించాయి. అందులో సందేహం లేదు. కానీ, నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రం ఇందుకు కాస్త భిన్నంగా ఉంది. ఊరూరా తిరిగి సరళమైన సామాన్యుడి భాషలో అద్భుతమైన ఉచ్ఛారణతో అనర్గళంగా ప్రసంగించి తెలుగువాడి ఆత్మగౌరవాన్ని తట్టిలేపిన ఆయన వాక్చాతుర్యం ఆయన విజయంలో కీలక పాత్ర వహించింది. ఎందరో తారలను అందలమెక్కించిన సినిమా రంగంలో కూడా తెలుగు భాష పరిస్థితి దయనీయంగా ఉంది. తెలుగు సినిమా అర్థం కావాలంటే ఇంగ్లీష్ లో సబ్ టైటిల్స్ చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలుగు భాషను కాపాడే బాధ్యత ప్రసార మాధ్యమాలపై కూడా ఉంది. ఇకనైనా మేల్కొని దిద్దుబాటు దిశగా అడుగులు వేస్తారని ఆశిస్తున్నాను. తెలుగు భాషకు గతంలో ఎన్నడూ లేనంతగా ముప్పు పొంచి ఉంది. కాపాడుకునేందుకు ఉద్యమ స్థాయిలో భాషాభిమానులందరూ సిద్ధం కావాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా మన భాషను మలచుకుంటూ ... ప్రపంచ భాషల్లోని మంచిని సమ్మిళితం చేసుకుంటూ మన భాషను సుసంపన్నం చేసుకోవాలి. అదే సమయంలో తెలుగు మాధ్యమంలో చదవితే భవిష్యత్ ఉండదనే అపోహలు తొలగించాలి. డిగ్రీ వరకు నేను తెలుగు మాధ్యమంలోనే చదివాను. ఇంగ్లీషు అభ్యాసం ఎనిమిదో తరగతిలో మొదలైంది. ఉద్యోగ ధర్మం కనుక ఆంగ్లంలో అభ్యాసం, వాడకం కొనసాగిస్తున్నాను. పల్లెటూరిలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో మాతృభాషలో చదువుకుని ఈరోజు నేను ఈ స్థాయికి చేరుకోగలిగాను. పాఠ్య పుస్తకాలు, విద్యాబోధన వ్యవహారికంలో కొనసాగడం నా లాంటి వారికి ఎంతో ఉపయోగపడింది. మనుషులంతా ఆలోచించేది మాతృభాషలోనే.. ఆ మాతృభాషలో విద్యాబోధన కొనసాగితే కలిగే ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. పోటీని తట్టుకోవాలంటే ఇతర భాషలను, ప్రధానంగా ఆంగ్ల భాషను విస్మరించలేం. అలా అని ఆంగ్లం కోసం తెలుగును త్యాగం చేయాల్సిన అవసరం లేదు. నాకంటే మెరుగైన వనరులున్నటువంటి ఈతరం వారు ఇంకెన్నో విజయాలను సాధించగలుగుతారు. ఆత్మ విశ్వాసం ముఖ్యం. తెలివి తేటలకు తెలుగువాడిలో కొదవలేదు. మన భాషే బలంగా తెలుగు సమాజం కూడా శాసించే శక్తిగా ఎదగాలనేదే నా ఆకాంక్షని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. ఏపీ అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, పలువురు భాషావేత్తలు సదస్సులో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి



- ప్రజాస్వామ్య పాలనకు ప్రజలు పట్టం కట్టాలి
- తెరాస పాలనతో ఒక్క టీచర్ పోస్టు లేదు
- నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం
- కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణలో నిజాంలాంటి పాలన అంతం కావాలి. అక్రమాలు, అవినీతి, అప్పుల పాలన పోవాలి. కుటుంబ పాలనకు తెరదించి ఒక ప్రజాస్వామ్య పాలనకు ప్రజలు స్వాగతం పలకాలి. తెరాస ప్రభుత్వాన్ని గద్దె దించే ఉద్యమం ఈ ప్రజా సంగ్రామ యాత్ర. కల్వకుంట్ల కుటుంబం అబద్ధాలపై పాలన సాగిస్తోంది. అవినీతి పాలనపోయి.. నీతివంతమైన పాలన రావాలంటే కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి. తెరాస అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు అన్యాయం జరుగుతోంది" అని కిషన్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ పాలన నుంచి విముక్తి కలిగించాలని భాజపా రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు తరుణ్ చుగ్ అన్నారు. రాష్ట్రాన్ని ఆలీబాబా 40 దొంగల్లా పాలిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలనకు అంతం కోసమే ఈ యాత్ర నిర్వహిస్తున్నామని, రాష్ట్రంలో భాజపా అధికారంలోకి రావడం ఖాయమని డీకే అరుణ అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఈ యాత్రతో పెనుమార్పులు సంభవించబోతున్నాయని లక్ష్మణ్ అన్నారు. రాష్ట్రంలో తెరాసకు ప్రత్యామ్నాయం భాజపానే అని అన్నారు. తెరాస, కాంగ్రెస్ రెండూ ఒకటేనని చెప్పారు.

# అప్పటి నుండే బ్లాక్‌మెయిల్



- తెదేపాలో ఎంపీ సీటు వచ్చిన నాటి నుండి మొదలు
- అప్పట్లో తెదేపా అధినేత చంద్రబాబుకు దృష్టికి తీసుకెళ్లా
- దొంగ పత్రాలు చూపించి రేవంత్ బ్లాక్ మెయిల్
- అన్ని అనుమతులతోనే ఆసుపత్రి నిర్మాణం
- రేవంత్ అరోపణలపై స్పందించిన మంత్రి మల్లారెడ్డి

**హైదరాబాద్,నేటిధాత్రి:** టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మంత్రి మల్లారెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. నువ్వానేనా అనేలా ఇద్దరు పరస్పరం సవాళ్లు విసురుకుంటున్నారు. తాజాగా రేవంత్‌రెడ్డిపై మంత్రి మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎంపీగా ఉన్నప్పటి నుంచి రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని మల్లారెడ్డి ఆరోపించారు. తెదేపా మల్కాజ్‌గిరి సీటు రేవంత్‌కు కాకుండా తనకు ఇచ్చినందుకు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారన్నారు. బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని అప్పుడే తెదేపా అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకూ రేవంత్ రెడ్డి తనను ఇబ్బంది పెడుతూనే ఉన్నారని మల్లారెడ్డి ఆక్షేపించారు.

2012లో వైద్య కళాశాలను ప్రారంభించినట్లు మల్లారెడ్డి చెప్పారు. బాలికల కోసం ప్రత్యేకంగా మహిళా కళాశాలను స్థాపించినట్లు వెల్లడించారు. వసతి గృహాల్లో దాదాపు 7వేల మంది అమ్మాయిలు ఉంటున్నారన్నారు. ఏవో కాగితాలు తీసుకొచ్చి తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. దొంగ పత్రాలు చూపెట్టి తనను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. అన్ని అనుమతులతోనే ఆస్పత్రిని నిర్మించినట్లు మంత్రి స్పష్టం చేశారు. తన కళాశాలలు, ఆస్పత్రులకు సంబంధించిన అన్ని పత్రాలు సక్రమంగానే ఉన్నాయని.. తన సంస్థలను ఉన్నతంగా నడుపుతున్నట్లు వివరించారు. తాను ఎంపీగా రూ.200 కోట్ల అభివృద్ధి పనులు చేసినట్లు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎంపీ అయ్యాక కూడా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆక్షేపించారు. పార్లమెంటులో కూడా మల్లారెడ్డి విద్యా సంస్థల గురించి ప్రశ్నలు వేశారని.. తన విద్యా సంస్థల్లో ఎలాంటి అక్రమాలు జరగలేదని కేంద్రం లిఖిత పూర్వకంగా సమాధానం చెప్పిందని వెల్లడించారు

# మరణించిన కేర్ డోంట్ కేర్

- రోజులు గడుస్తున్నా ముందుకు సాగని విచారణ
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా వైద్యశాఖ
- రేపు మాపంటూ విచారణ వాయిదా
- వైద్యశాఖ తీరుపై ప్రజల్లో అనుమానాలు
- కఠిన చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు



**వరంగల్ ప్రతినిధి ,నేటిధాత్రి:** వైద్యం అందించడంతో నిర్లక్ష్యం వహించడంతో శిశువు మృతి చెందినప్పటికి అందుకు కారణమైన అసుపత్రిపై చర్యలు తీసుకోవడానికి జిల్లా వైద్యశాఖ అధికారులు ఏమాత్రం శ్రద్ధ వహించకపోవడంపై జిల్లా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ధనార్జనే ధ్యేయంగా నడుపుతున్న ఆసుపత్రులు చేస్తున్న అకృత్యాలు అపడానికి , ఇలాంటి ఘటనలు జరిగిన సంధర్భంలో బాధితులకు న్యాయం జరిగే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆసుపత్రులపై ఉక్కుపాదం మోపి ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగించాల్సిన వైద్యశాఖ అధికారులు వారి విధులును నిర్వహించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు తీవ్రమౌతున్నాయి. ప్రాణాలు పోయినా విచారణ చేయకపోవడానికి గల కారణాలు ఇప్పటి వరకు అధికారులు వెల్లడంచకపోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తున్నది. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం లక్ష్మపురం గ్రామానికి చెందిన మామునూరు రవళి అనే మహిళకు ఈ నెల 20న ఓ ప్రైవేటు అసుపత్రిలో ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ఈ శిశువును నగరంలోని కేర్ అసుపత్రి నిర్వాహకుడు, సీకేఎం ఆసుపత్రిలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మి నారయణ రవళి ప్రసవించిన ఆసుపత్రిలో సైతం విధులు నిర్వహిస్తున్న క్రమంలో పరీక్షించి పాపా ఆరోగ్యంగానే ఉందని అవసరమైతే నాకు ఓ ఆసుపత్రి ఉందని అవసరమైతే రావాలని చెప్పి విజిటింగ్ కార్డు ఇచ్చి వెళ్లాడు. రవళికి సర్జరీ అవ్వడంతో నాలుగు రోజులు వైద్యం పొందిన క్రమంలో 24న ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయ్యారు. ఈ క్రమంలో ఒక్కసారి పాపాను డాక్టర్‌కు చూపించి వెళదామని లక్ష్మినారయణకు సంబంధించిన కేర్ అసుపత్రికి తీసుకుని వచ్చారు. అసుపత్రిలో సుమారు 2 నుండి మూడు గంటలు వేచి చూసిన తర్వాత డాక్టర్ లక్ష్మినారయణ పాపాకు పస్కలు అయ్యాని చికిత్స చేయాలని సూచించడంతో పాటు చాలా వరకు డబ్బులు అవుతాయని తల్లిదండ్రులకు తెలిపాడు. దీంతో విస్తుపోయిన తల్లిదండ్రులు డబ్బు ఎంత ఖర్చైనా సరే మాకు పాప కావాలని చెప్పడంతో చికిత్స చేస్తు పోతుందని ధైర్యం చెప్పి చికిత్స ప్రారంభించిన క్రమంలో వారు చేసిన చికిత్స విధానమో లేక వైద్యుని నిర్లక్ష్యమో తెలిదు గాని గంటల వ్యవధిలోనే శిశువును చంపేసారని తల్లిదండ్రులు ఆరోపించారు. పాపా చావుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని తీవ్రస్థాయిలో నిరసనవ్యక్తం చేశారు. ఈదంతా జరిగి నాలుగు రోజులు గడుస్తున్నా విచారణ ముందుకు సాగడం గాని చర్యలకు గాని అధికారులు ఏ మాత్రం ముందుకు సాగకపోవడంతో అధికారులు వ్యవహారంపై అనుమానాలు తలెత్తుతున్నాయి.

### కఠిన చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

ప్రాణాలను లెక్క లేకుండా వైద్య సౌకర్యాలు అవసరమైన క్రమంలో కేవలం పైసలకు మాత్రం ప్రాధాన్యతనిస్తూ ప్రాణాలను నిర్లక్ష్యం చేస్తున్న వారిపై విచారణ చేసిన బాధితులకు న్యాయం చేయడంతో పాటు వైద్య వ్యవస్థపై ప్రజల్లో సన్న గిల్లుతున్న ఆశలను తిరిగి నిలబెట్టాలని సామాజిక ఉద్యమా కారులు కోరుతున్నారు. ప్రధానంగా అక్రమ మార్గంలో ఆసుపత్రులు నడుపుతూ అర్హత లేని వారిని నియమించుకున్న ఆసుపత్రుల పట్ల ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కరోనా మార్గదర్శకాలు పొడిగింపు



- కేసులు పెరుగుతుండడంతో కేంద్రం నిర్ణయం
- శనివారం ఉత్తర్వులు జారీ చేసిన హోంశాఖ

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:** భారత్ లో కరోనా కేసులు రోజువారీగా పెరుగుతుండడంతో కేంద్ర ప్రభుత్వం కరోనా మార్గదర్శకాలను సెప్టెంబర్ 30 వరకు పొడిగించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. కరోనా థర్డ్ వేవ్ ను దృష్టిలో ఉంచుకుని మార్గదర్శ కాలను పొడిగించినట్టు కేంద్ర హోంశాఖ స్పష్టం చేసింది. వచ్చే పండుగల సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు గుమిగూడ వద్దని కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పరిస్థితిని బట్టి ఆయా రాష్ట్రాలు కరోనా ఆంక్షలను విధించాలని కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో కరోనా యాక్టివ్ కేసులు ఆందోళన కలిగిస్తున్నాయని, జాతీయ స్థాయిలో మాత్రం పరిస్థితి స్థిరంగా కనిపిస్తుందని, ఈ క్రమంలో ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తమ పరిధిలో కరోనా విస్తరించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ స్పష్టం చేసింది. వచ్చే రోజుల్లో చాలా పండుగలు ఉన్నందున ఒకే చోట భారీ ఎత్తున జనం గుమిగూడ కుండా కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. పండుగ వేళల్లో కరోనా వ్యాప్తి చెందకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉందని కేంద్రహోం శాఖ తేల్చిచెప్పింది.

## కేసీఆర్ రక్తం దళితులకు అవసరం లేదు: దాసోజు శ్రవణ్



**డెస్క్,నేటిధాత్రి:** "దళితుల కోసం రక్తం ధారపోస్తానని సీఎం కేసీఆర్ అంటున్నారు. కేసీఆర్ రక్తం దళితులకు అవసరం లేదు. మీ కుర్చీ ఇవ్వండి చాలు. ఉన్న రెండేళ్ల కాలాన్ని దళితులకు కేటాయించండి. తెలంగాణ ఉద్యమ సమయంలో దళిత నాయకుడే సీఎంగా ఉంటారని.. లేకపోతే తల నరుక్కుంటానని చెప్పి మాట తప్పారు. దళితులకు బడ్జెట్‌లో మిగిలిపోయిన సబ్ ప్లాన్ నిధులు రూ.65 వేల కోట్లు విడుదల చేయండి. సీఎం కేసీఆర్‌ను ఇన్నాళ్లు భరిస్తూ వచ్చాం.. ఇకపై సహించేది లేదు. ప్రశ్నించే గొంతుకలను అణిచి వేస్తున్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగ ఖాళీలున్నాయి. వాటిని భర్తీ చేస్తే కనీసం 40 వేల ఉద్యోగాలు దళితులకు వస్తాయి. ఉద్యమకాలంలో 1,200 మంది చనిపోతే.. 500 మందికే పరిహారం చెల్లించి చేతులు దులుపుకున్నారు. ఇకనైనా సీఎం కేసీఆర్ సభ్యత, సంస్కారంతో కూడిన రాజకీయాలు చేయాలి" అని దాసోజు వ్యాఖ్యలు చేశారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
ఆదివారం 29-08-2021

# వాడుక భాష ఖ్యాతి ప్రపంచానికి చాటాలి

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్

**సుబేదారి (హనుమకొండ జిల్లా )నేటిధాత్రి:** తల్లి పాల వంటి స్వచ్ఛమైన తెలుగు వాడుక భాషా ఖ్యాతిని ప్రపంచానికి చాటాలని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ పిలుపునిచ్చారు .శనివారం సుబేదారి లోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ మామిడి లింగయ్య అధ్యక్షతన అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలుగు భాష ఉన్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు .తెలుగు భాష గొప్ప తనాన్ని భాష అని అభివర్ణించారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారని పేర్కొన్నారు .మాతృభాష కాపాడేందుకు అందరూ పాటుపడాలని చెప్పారు. తెలుగు భాష గ్రాంధిక వ్యవహారాలను దుడ్డు కర్రతో కొట్టి వ్యవహారిక భాషను ప్రజల్లోకి తెచ్చిన పితామహుడు గిడుగు రామ్మూర్తి అని కొనియాడారు. వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక భాష విశ్వవిద్యాలయం అని కొనియాడారు. పిడుగు ఆశయాలు అమలు కోసం పాట పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలత ,ఏ. ఆర్ .కృష్ణయ్య తెలుగు విభాగం అధ్యాపకులు .కళాశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యధిక మంది పిల్లలు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి

**మహబూబాబాద్,నేటిధాత్రి:** విద్యాసంస్థలు పునః ప్రారంభిస్తునందున విద్యార్థులు పాఠశాలకు అత్యధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో సెప్టెంబర్ 1వ తేదీ నుండి విద్యా సంస్థల పునఃప్రారంభం పై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధ్యక్షతన మంత్రి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాఠశాలల పునః ప్రారంభం వేడుకలను అట్టహాసంగా చేపట్టాలన్నారు పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు 1209 పాఠశాలలు ఉండగా అందులో 126 ప్రైవేట్ పాఠశాలలు ఉండటం ఎక్కువగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కంటే తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటం సరికాదన్నారు.
అంగన్వాడీ కేంద్రాలను పాఠశాలల లోనే ఏర్పాటు చేయడం ఫలితాలు రాబట్టవచ్చు అన్నారు.
అదేవిధంగా అంగన్వాడి పరిధినుండి ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టేందుకు పరిశీలిస్తామన్నారు.
కోవిడ్ 6 శాతంగా ఉందని యాక్టివ్ కేసులు 173 ఉన్నాయన్నారు. సీజనల్ డిసీజెస్ లో భాగంగా జిల్లాలో 19 మలేరియా కేసులు ఉండగా అత్యధికం గంగారం లో 9 నమోదైన వన్నారు. డెంగ్యూ కేసులు 17 నమోదవగా 6 డెంగ్యూ కేసులు కురవి లో నమోదయ్యాయని అన్నారు. వైద్య శాఖ అధికారులు గ్రామాలలో పర్యటించాలని సీజనల్ వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబరు 1వ తేదీ నుండి పాఠశాలలకు విద్యార్థులు రానునందున అధికారులు మౌలిక వసతుల కల్పన త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు.
జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి పాఠశాలలో పునఃప్రారంభం కానున్నందున అధికారులు అప్రమత్తం చేశామని పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.
శానిటేషన్ పై ప్రధాన దృష్టి సారించామన్నారు. పాఠశాలలో చేతులు కడిగే విధానంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు అదే విధంగా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ విద్యాబోధనకు చర్యలు



తీసుకుంటున్నామన్నారు ఐదు వేలకు పైగా ఉపాధ్యాయులు ఉన్నారని ప్రతి పాఠశాలను క్షేత్రస్థాయిలో అధికారులను పర్యటింప చేసి అన్ని వసతులతో విద్యనందించేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు అదేవిధంగా పాఠశాల ఆవరణ పరిశుభ్ర పరుస్తూ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు పిచ్చి మొక్కలు చెత్తాచెదారం తొలగింప చేస్తున్నామన్నారు.
మహబూబాద్ శాసనసభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నీటి నిల్వ ఉన్న ప్రాంతాల పై చర్యలు తీసుకోవాలన్నారు ప్రభుత్వ భవనాలు వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్ అత్యంత అవసరమని బాలికల పాఠశాలలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు త్రాగునీటి సరఫరా లో క్లోరినేషన్ జరగాలని ట్యాంకులను పరిశుభ్ర పరచాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ చైర్మన్ కుమారి బిందు అదనపు కలెక్టర్ కొమరయ్య మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కాజీపేటలో ఓ మగువ మేలుకో షార్ట్ ఫిలిం చిత్రీకరణ



**కాజీపేట, నేటిధాత్రి:** పట్టణంలో శనివారం ఓ మగువ మేలుకో షార్ట్ ఫిలింను డైరెక్టర్ కాజీపేట శివాజీ చిత్రీకరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ కళాకారులకు పుట్టిన నిలయం ఓరుగల్లు అని అన్నారు. మహిళల పై జరిగే యాసిడ్ దాడులు, ర్యాగింగ్, ప్రేమ పేరుతో జరిగే అరాచకాలు తదితర విషయాల నుంచి మహిళలు తమను తాము ఎలా రక్షించుకోవాలి అనేదే తమ షార్ట్ ఫిలిం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇటీవల ఒక అమ్మాయి నడి రోడ్డుపై హత్యకు గురవుతున్న కూడా జనాలు చూస్తూ ఉన్నారు తప్పితే మానవతా దృక్పథంతో అమ్మాయిని కాపాడే ప్రయత్నం చేయకపోవడం బాధకారమన్నారు. కావున ప్రతి ఒక్కరూ మేలుకొని ఆడపిల్లల్ని కాపాడాలి అని కోరుకుంటున్నామని, అదే తమ చిత్రంలో చూపించడం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వం కళాకారులను గుర్తించి ఆదుకోవాలని కోరారు. ఈ చిత్రంలో నటీనటులు డప్పు శ్రీకాంత్, దుర్గ కుమారు, రమేష్, కీర్తన తదితరులు నటిస్తున్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## రూ.4 కోట్ల 35 లక్షల విలువగల పనులకు శంకుస్థాపన



**కమలాపూర్ (హన్మకొండ),నేటిధాత్రి:** హుజురాబాద్ నియోజక వర్గం పరిధిలోని కమలాపూర్ మండలం అంబాల శనిగరం గ్రామాల్లో రూ. 4కోట్ల35 లక్షల విలువగల అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్,పరకాల శాసన సభ్యుడు చల్ల ధర్మ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ బాబు లు శంకుస్థాపన చేశారు .అంబా ల గ్రామములో రూ. 2కోట్ల18 లక్షలు,శని గరం గ్రామములో రూ. 2 కోట్ల 17 లక్షల పనులకు శనివారం శంకుస్థాపనలు జరిపారు. వీటిలో గ్రామ పంచాయతీ భవనాలు,మహిళ సమాఖ్య భవనాలు,వివిధ కుల సంఘాల భవనాలు,పలు సిసి రోడ్లకు,గ్రామాల్లో డ్రైనేజ్ కాలువల నిర్మాణం తదితర అభివృద్ధి నిర్మాణ పనులు ఉన్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం అని, తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అండగా వుంటుందని,ప్రజలకు కావల్సిన సౌకర్యాల కల్పనకు గానూ కృషి చేస్తుందని అన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో తెరాస అభ్యర్థిని గెల్లు శ్రీనివాస్ ను బారి మెజారిటీ తో గెలిపించాలని,అయన గెలుపుతో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల ఇంఛార్జి పెరియల రవీందర్ రావు,జెడ్పీటీసీ కల్యాణి లక్ష్మణ్ రావు,మండల రైతుబంద్ అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి శ్రీనివాస్,తెరాస నాయకులు సత్య నారాయణ రావు,ఇంద్ర సేనా రెడ్డి,ప్రదీప్ రెడ్డి,పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

# పాఠశాలల ప్రారంభానికి అంతా సిద్ధం చేయాలి

## ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్



**తొర్రూరు(మహబూబాబాద్),నేటిధాత్రి:** పాఠశాలల్లో ప్రత్యేక తరగతుల ప్రారంభానికి అంతా సిద్ధం చేయాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ లు అన్నారు. ప్రత్యక్ష తరగతులను సెప్టెంబర్ ఒకటి నుంచి ప్రారంభించనున్న నేపథ్యంలో శనివారం మండలంలోని వెలికట్ట, నాంచారి మదూరు గ్రామాల లోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను ఎంపీడీవో భారతితో కలిసి ఎంపీటీసీ, జెడ్పీటీసీ లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పిటిసి లు మాట్లాడుతూ...పాఠశాలల ఆవరణలు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదులను శుభ్రం చేయడం, నీటి వసతులను కల్పించడం, తదితర పనులు త్వరితగతిన చేయాలన్నారు. పాఠశాలల్లో సౌకర్యాల కల్పనపై విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 40 శాతం వరకు ఖర్చు చేయనున్నారని తెలిపారు. పాఠశాలలకు వచ్చే గ్రాంట్‌ను కూడా ఆయా పాఠశాల అభివృద్ధికి వాడనున్నారన్నారు. బడులు, కాలేజీలను ప్రారంభించాలని సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు స్వాగతిస్తున్నారని తెలిపారుర్యక్రమంలో వెలికట్ట, నాంచారి మదూరు, సర్పంచులు పోసాని పుష్పలీల సంతోష్, గుంటుక యాదలక్ష్మీ యాకయ్య, డి ఎల్ పి ఓ షర్ఫుద్దీన్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, హెచ్ఎం లు రఘునందన్ రావు, వెంకటేశ్వర్లు, ఉమాదేవి, బాబు నాయక్, ఎస్ఎంసి చైర్మన్ మడిపెద్ది సారయ్య, సిబ్బంది రమేష్ చందర్ ,గుంశావళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను నియంత్రించాలి



**కేసముద్రం (మహబూబాబాద్), నేటి ధాత్రి:** అంగన్వాడి టీచర్లకు కేసముద్రం మండలం కు సంబంధించి బేటీ బచావో బేటీ పడావో మరియు బాలల పరిరక్షణ అక్రమ దత్తత, బాల కార్మికులు తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు బాల్యవివాహాలను వారి యొక్క పరిధిలో సంబంధిత తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి ఆపాలన్నారు. అదేవిధంగా బాల్య వివాహం చేస్తే బాల్య వివాహ చట్టం 2006 ప్రకారం వివాహం నిర్వహించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాలల సంరక్షణ అధికారి వీరన్న మాట్లాడుతూ పిల్లల యొక్క సంరక్షణ భారంగా అనిపిస్తే అట్టి పిల్లలను ప్రభుత్వానికి ఇవ్వాలని మరియు అక్రమ దత్తత ఇచ్చిన, తీసుకున్నా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వివాహం జరిగేటప్పుడు అందరూ వయస్సును పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు దుర్గా, విజయ, రమాదేవి, వెంకటాచారి ఎలబోయిన సారయ్య, కందాల కృష్ణమూర్తి, జాన్ మహబూబ్ అంగన్వాడి టీచర్లు రమన, యశోద, పద్మ, సరిత, సునీత, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# గోదాముల నిర్మాణానికి అవసరమైన స్థలం పరిశీలన

## జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిధాత్రి:** శనివారం అదనపు కలక్టర్ సంధ్యా రాణి తో కలసి రోడ్లు మరియు రహదారుల అతిథి గృహం పరిధిలోని పలు బిల్డింగులను పరిశిలించారు. ప్రభుత్వ భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను నివేదిక రూపంలో వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ నాగేందర్ రావు, ఈ ఈ ఎల్. రాజన్,డిఆర్ ఓ వాసుచంద్ర, హనుమకొండ తహసీల్దార్ రాజకుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు




**సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిధాత్రి:** జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల కార్యాచరణ లో భాగంగా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ-వరంగల్ చైర్మన్ నందికొండ నర్సింగ్ రావు ఆదేశాల మేరకు జూనియర్ సివిల్ జడ్జి పి.దేవి మానస శనివారం సహృదయ అనాధ వృధ్ధాశ్రమం లో నాల్సా (పేదరికం నిర్మూలన పథకం సమర్థవంతంగా అమలు మరియు సీనియర్ సిటిజన్ పథకం) అంశాలపై "న్యాయ విజ్ఞాన సదస్సు" ను నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి పి.దేవి మానస మాట్లాడుతూ" పేదరికం ఒక సామాజిక, ఆర్థిక సమస్య. ఇది దీర్ఘకాలికంగా సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి, దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం అంటారు. పేదరికంతో బాధపడుతున్న వారిని పేదలు అంటారు. పేదరికమే అత్యంత తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన అని తెలిపారు. పేదరిక నిర్మూలన కొరకు వివిధ పథకాల ప్రయోజనాలు అసలైన లబ్ధిదారులకు చేరడం లేదని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి చట్టాలపై మరియు వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కచ్చితంగా ఉండాలని తెలియజేశారు. ప్రస్తుత కోవిడ్-19 విపత్కర పరిస్థితుల్లో వృద్ధులకు, సరైన ఆరోగ్య, ఆహార, భద్రత, పోషణ అందించడం అనేది మన అందరి యొక్క ముఖ్యమైన కర్తవ్యం అని అన్నారు. వృద్ధుల ఆరోగ్య మరియు వ్యక్తిగత సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అలాగే సమాజంలో నిరాదరణకు గురైన కుటుంబాలను, ఆదుకొనుటకు వ్యక్తులు మరియు వ్యవస్థలు ముందుకు రావాలని అని సూచించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఆవాసం పొందుతున్న అనాథ వృద్ధులకు పండ్లను అందించారు. ఈ యొక్క కార్యక్రమం నందు సహృదయ అనాధ వృధ్ధాశ్రమం సంస్థ నిర్వాహకులు యాఖూబీ పాల్గొన్నారు.

# చెత్తను రోడ్లపై వేసినందుకు పెనాల్టీలు

## రూ.9000 జరిమానాల విధింపు



**వరంగల్, నేటిధాత్రి :** చెత్తను రోడ్ల మీద వేసినందుకు రూ.9 వేలు పెనాల్టీ విధించినట్లు సూపర్ వైజర్ నరేంధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం సి.ఎం.హెచ్.ఓ.క్షేత్ర స్థాయిలో ఖాజిపేట ప్రధాన రహదారి తో పాటు,రహ్మత్ నగర్,చౌరస్తా, సోమిడి రోడ్,జూబ్లీ మార్కెట్ ప్రాంతాల్లో వ్యాపారాలు నిర్వహిస్తూ చెత్తను రోడ్ల మీద వేసిన వీధి వ్యాపారులు,కిరాణ షాపు యజమా నులు, బిర్యానీ దుకాణా లు,హెూటల్స్, మెకానిక్ దుకాణ దారులు మొదలైన 15 మంది దుకాణా దారులు చెత్తను రోడ్ల పైన వేయడమే కాకుండా నిషేధిత ప్లాస్టిక్ ను వినియోగిస్తున్నట్లు గుర్తించిన నేపథ్యంలో సి.ఎం.హెచ్.ఓ. ఆదేశం మేరకు ఆయా ప్రాంతాల్లో ఎన్ఫోర్స్మెంట్ బృందం తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించడం జరిగిందని,దుకాణ దారులు ఖచ్చితంగా చెత్తను డబ్బాల్లోనే వేసి తమ వద్దకు వచ్చే చెత్త ట్రాక్టర్,ఆటో వారికీ అందజేయాలని లేని పక్షం లో జరిమానాలు విధించబడుతాయని పర్యావరణ పరిరక్షణలో భాగం గా ప్లాస్టిక్ ను విడనాడాలని ఆయన దుకాణ దారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లు రవీందర్,శ్రీను,జవాన్లు,ఎన్ఫోర్స్మెంట్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గానికి ఘనంగా సన్మానం

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



**ఏనుమాముల వరంగల్: నేటిధాత్రి:** వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఎన్నికల లో రసవత్తరంగా ఇంతవరకు కనీవినీ ఎరుగని రీతిలో ఘన విజయం సాధించిన బొమ్మినేని ప్యానల్ ను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు సాదరంగా ఆహ్వానించి ఛాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి, ని ఉపాధ్యక్షులు మొగిలి చంద్రమౌళి ,ప్రధాన కార్యదర్శి మడూరి వేదప్రకాశ్,సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాదికారి అల్లె సంపత్ మరియు ఇ.సి మెంబరులను సన్మానించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వ్యాపారవర్గాలు పాల్గొన్నాయి.

# బీసీల హక్కుల కోసం ఉద్యమిస్తా



**కాజీపేట,నేటిధాత్రి:** బీసీల హక్కుల కోసం ఉద్యమిస్తానని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓర్సు సాంబరావు అన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా నియామకాపు పత్రాలను ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా కాజీపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటాలను కొనసాగిస్తానని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకులుగా వాడుకుంటున్నాయే తప్ప బీసీలను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. రాష్ట్రంలోని బీసీలందరిని ఏకతాటిపైకి తెచ్చి బీసీల హక్కుల కోసం ఉద్యమిస్తామని తెలిపారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పదవిని అప్పగించిన సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, జాతీయ ఉపాధ్యక్షులు అలకుంట్ల ఎల్లయ్యలకు కృతజ్ఞతలను తెలియచేశారు.

# పాఠశాల తనిఖీచేసిన ఎంపీడీవో

**మొగుళ్లపల్లి,నేటిధాత్రి:** సెప్టెంబర్ 1 తేదీ నుండి ప్రారంభం కానున్న పాఠశాలలను విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారి భవిష్యత్తు మరియు ఆరోగ్యరీత్యా గుర్తుంచుకొని స్కూళ్లను తనిఖీ చేసిన ఎంపీడీవోరంగాపురం లోని జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ తనిఖీ చేసిన ఎంపీడీఓ, ఆమె వెంట ఎంపీవో శ్రీనివాస్ ఈసీ విఠల్ దుబాసి సూపరింటెండెంట్ హుస్సేన్ ఉన్నారు, కార్యక్రమం లో వైస్ ఎంపీపీ రాజేశ్వర్రావు ఉప సర్పంచ్ కార్యదర్శి సునీత స్కూల్ స్టాఫ్ జీపీ సిబ్బంది పాల్గొన్నారు

నేటిధాత్రి
Page : 4
29-08-2021 ఆదివారం

# అంగరంగ వైభవంగావెంకటేశ్వరస్వామి కళ్యాణం



చిల్పూర్:(జనగామ) నేటిధాత్రి, మండల కేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.కోరిన కోర్కెలు తీర్చుతూ దినదినాభివృద్ధి చెందుతూ భక్తుల కోర్కెలు తీర్చు తున్న చిల్పూరు గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి కళ్యాణం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులకు కల్యాణోత్సవం లో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు రంగాచార్యులు, రవీందర్ శర్మల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి అష్టోత్తర హారతి, ప్రత్యేక అర్చనలు, హారతులు భక్తిప్రపత్తులతో ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి కట్న కానుకలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తజనంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి లక్ష్మీ ప్రసన్న,ఆలయ సిబ్బంది వీరన్న, శేఖర్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొవిడ్ వ్యాక్సిన్ అందరూ వేసుకోవాలి



కొడకండ్ల: (జనగామ) నేటిధాత్రి, ప్రతి ఒక్కరూ కోవిడ్ వ్యాక్సిన్ తప్పకుండా వేసుకోవాలని మండల కేంద్రంలోని హరిజన కాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దోర్ణం ప్రభాకర్ అన్నారు. సెప్టెంబర్ 1 నుంచి పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న సందర్భంగా,శనివారం రోజున విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్-19 వ్యాప్తి చెందే విధానం, వైరస్ రాకుండా వ్యాధి లక్షణాల నివారణ కు తల్లిదండ్రులు, పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. అదేవిధంగా పిల్లల తల్లిదండ్రులు, పాఠశాలలో పనిచేసే వంటమనుషులు, స్కావెంజర్ లు అందరూ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేసుకోవాలని సూచించారు. పాఠశాలను స్వచ్ఛ పాఠశాల, సురక్ష పాఠశాలగా చేయుటకు పాఠశాల యాజమాన్య కమిటీ, సభ్యులు, తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ అందె యాకన్న ,వైస్ చైర్మన్ జవ్వాజి స్వరూప, ఉపాధ్యాయులు కీర్తి రాంబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఒక్కరోజు సత్యాగ్రహ దీక్ష



నెక్కొండ, నేటిధాత్రి: మండలంలోని అంబేద్కర్ కూడలి వద్ద పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి,సింగ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఒక్కరోజు సత్యాగ్రహ దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల ఇంద్ర దేవ్ ముఖ్య అతిథిగా సత్యాగ్రహ దీక్షలో పాల్గొని దీక్ష చేపట్టారు. అనంతరం వేముల ఇంద్ర దేవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపడుతున్న అటువంటి దళిత గిరిజన బహిరంగ సభ కు మద్దతుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ పిలుపుమేరకు ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవ రెడ్డి నాయకత్వంలో నెక్కొండ మండలం లోని అంబేద్కర్ సెంటర్లో ఒక్కరోజు సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నామని నర్సంపేట నియోజకవర్గం లో హుజురాబాద్ మాదిరిగానే దళిత బంధ్ ప్రకటించి దళితుల అందరికీ న్యాయం చేయాలని దళితుల పట్ల కపట ప్రేమ చూపుతోందని లేదంటే ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఒక్కరోజు సత్యాగ్రహ దీక్షకు పిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి సభా ప్రాంగణానికి హాజరై సంఘీభావం తెలియజేసి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాహుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్, చెన్నా రావు పేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్, నల్లబెల్లి మండలం అధ్యక్షుడు పురుషోత్తం సురేష్ యువజన నాయకులు బొమ్మ నేని భరత్, ఈదు నూరి దిలీప్, పోలిశెట్టి భాను, నెక్కొండ యూత్ ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్, బండి శివకుమార్, మండల యువజన ఉపాధ్యక్షుడు రాం పెల్లి శ్రవణ్, భూక్య మింటూ, నరేష్ మైదాం రాకేష్, మెరుగు శ్రీకాంత్ , కమలాకర్ ,సముద్రాల ఈశ్వర్, చల్ల చందు ,కొమ్మ కార్తీక్ ,ప్రవీణ్ రెడ్డి ,శ్రీధర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన కార్యదర్శి పదవికి సురేష్ నాయక్ రాజీనామా



తొర్రూర్, నేటిధాత్రి:కాంగ్రెస్ ఎస్టి సెల్ మండల ప్రధాన కార్యదర్శి పదవికి జాటోత్ సురేష్‌నాయక్ రాజీనామా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పార్టీ నాయకులతో ఉన్న విభేదాల కారణంగా తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు సురేష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ గ్రామ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా కార్యకర్తలకు గ్రామ నాయకులకుప్రజలకు అందుబాటులో ఉండడానికిఈనిర్ణయం తీసుకున్నానని తెలిపారు. వచ్చే ఎన్నికలలో గిరిజన తండాలలో గ్రామపంచాయతీ పరిధిలో మెజార్టీ ఓట్లు సాధించే దిశగాపార్టీగెలుపు కొరకుకృషిచేయడానికి మహబూబా బాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి గారి నాయకత్వంలో మరియు జిల్లా ఎస్ టి సెల్ అధ్యక్షులు బానోత్ ప్రసాద్ నాయక్, మండల అధ్యక్షులు జాటోత్ రవి నాయక్ గారి అడుగుజాడలో నడిచి వారి సూచన మేరకు గ్రామాలలో పార్టీని బలోపేతం చేయడానికి నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. మండలం లో కాంగ్రెస్ పార్టీలో ఎస్ టి, ఎస్సీ కులాలను పార్టీలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కొందరు వ్యక్తులు వారి సొంత లాభాల కోసం గ్రూపులుగా ఏర్పాటు చేసుకొని పార్టీని నష్టం చేసేదిశగా నాయకుల వ్యవహారం ఉందన్నారు. మేముకొన్ని సంవత్సరాలుగా పార్టీకోసంఎన్ని ఇబ్బందులు ఎదురైనా కష్టపడి పని చేస్తుంటే సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయాలి



శాయంపేట, నేటిధాత్రి: ప్రతి వర్షాకాలం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే విధంగా, నిర్ధారించిన గడువు ముగిసిన సంవత్సరాల తరబడి కొనసాగుతున్న కొప్పుల బ్రిడ్జి నిర్మాణం పనులు వేగవంతంగా చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద శ్రీకాంత్ అన్నారు. శనివారం గ్రామ శివారులో చలి వాగు వద్ద నిర్మాణం చేపట్టిన పనులను శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి హయాంలో ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించి కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తే టెండర్ దక్కించుకున్న గుత్తేదారు నిర్లక్ష్యం కారణంగా సంవత్సరాల తరబడి బ్రిడ్జి పనులు కొనసాగుతుండడం ప్రజలు తీవ్రమైతే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. రాకపోకలకు నిత్యం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అత్యవసర సందర్భాల్లో ప్రజలు హాస్పిటల్ కి వెళ్లడానికి 108 వాహనాలు కూడా రాకపోకలు జరుపలేని పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. బ్రిడ్జ్ నిర్మాణంపనుల్లో జాప్యం వహిస్తున్న గుత్తేదారు పై చర్యలు తీసుకుంటూ బ్రిడ్జి పనులు వేగవంతంగా చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

# ఎక్సైజ్ అధికారులు నిద్ర మత్తు వీడాలి

- మద్యం అధిక ధరలకు అమ్ముతున్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- ఏవైఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య డిమాండ్.



చిట్యాల,నేటిధాత్రి:రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మద్యంధర ఎమ్మార్పీ ధర కంటే తమకు ఇష్టం వచ్చినట్లు ఎక్కువ ధరకు అమ్ముతున్న వారిపై సంబంధించిన జిల్లా అధికారులు చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన మండల కో-కన్వినర్ సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య మాట్లాడుతూ. ప్రభుత్వం విధించిన ఎమ్మార్పి ధరల కంటే లాభార్జన ధ్యేయంగా ఎక్సైజ్ అధికారులకు ప్రతి నెలా వారి మామూలు వారికి ముట్ట జెప్పడంతో పర్యవేక్షణకు రాకపోవడం వల్ల మద్యం దుకాణాలు( బ్రాండి షాపులు) బెల్టుషాపులు తమకు ఇష్టం వచ్చినట్లు అధిక ధరలకు అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎక్సైజ్ అధికారులు మామూళ్లు తీసుకోక పోతే ఎందుకు పర్యవేక్షణ చేయడం లేదని ప్రశ్నించారు? అధిక ధరలకు అమ్ముతున్నా వారిపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇదే అదునుగా భావించి గ్రామాలలో ఒక బాటిల్ కు (క్వటర్) కు 50 నుండి 100 రూపాయల వరకు అదనంగా అమ్ముతు సామాన్య ప్రజలకు నష్టం కలిగించుతున్నారన్నారు. ఎక్సైజ్ అధికారులు నిద్ర మత్తును వీడాలని, ప్రభుత్వానికి, సంబంధిత జిల్లా అధికారులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ప్రభుత్వం విధించిన ఎమ్మార్పి ధరల కంటే అధిక ధరలకు అమ్ముతున్నా వారిపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సంబంధించిన అధికారులను మల్లయ్య డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఏవైఎస్ జిల్లా సాంస్కృతిక కార్యదర్శిమ జన్నే యుగేందర్, జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, చిట్యాల మండల అధ్యక్షుడు బొడ్డు ప్రభాకర్, మండల కో-కన్వినర్ సరిగొమ్ముల రాజేందర్ నాయకులు పుల్ల ప్రతాప్, గుర్రం తిరుపతి, గుర్రం రాజమౌళి, కనకం తిరుపతి, గురుకుంట్ల కిరణ్, పుల్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో మూడురోజుల కరోన వ్యాక్సిన్ కార్యక్రమం



నడికూడ నేటి ధాత్రి: మండలంలోని వరికోల్ గ్రామం లో (26 , 27, 28 మూడు రోజులు)కోవిడ్ 19 (కరోన) టీకాలు వేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు తెలంగాణ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉచిత కోవిడ్ -19 టీకాలు (కరోనా ) లివరికోల్ గ్రామ అభివృద్ధి ప్రదాత గౌరవ ఎమ్మెల్సీ శ్రీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజలు కరోనా బారినపడకుండా ఉండడానికి మరియు మానవ శరీరంలో రోగనిరోధకశక్తిని పెంచుకోవడాని ఉపయోగపడుతుందని సూచన మేరకు హనుమకొండ జిల్లా వైద్యా%ద% ఆరోగ్య అధికారి శ్రీ లలితా దేవి ఆధ్వర్యంలో వరికోల్ గ్రామ సర్పంచ్ శ్రీమతి సాదు నిర్మల సామిరెడ్డి మరియు ఎమ్ పిటిసి చంద కుమారస్వామి పర్యవేక్షణలో 18 సంవత్సరాలు పై బడిన వారికి మొదటి డోసు మాత్రమే వారందరికీ కొవిడ్ -19 ఉచితంగా వరికొల్ గ్రామపంచాయతీలో మూడు రోజుల నుండి రాయపర్తి పిఎచ్ సి డాక్టర్ ప్రదీప్ కుమార్ ఎచ్ఈఓ సూపర్వైజర్ ఎఎన్ఎమ్ ఆశా కార్యకర్తల , గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో సిబ్బంది 906 మందికి కోవిడ్-19 టీకాలు 18 సంవత్సరాల నుండి 90 సంవత్సరాల వరకు ఉన్న ప్రజలందరూ టీకాలు మొదటి డోసు వేసుకొని వేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వరంగల్ వజ్రం తెరాస రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస రెడ్డి కి రెండు నెలల నుండి మరియు ఉన్నత వైద్యాధికారులను సమయం పరిచిన వరికోల్ శ్రీ రామలింగేశ్వర ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీ పో రెడ్డి వాసుదేవ రెడ్డి కి దీనికి వెంటనే స్పందించి నూతన హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి శ్రీమతి డాక్టర్ లలితాదేవి కి రాయపర్తి పీఎచ్ సి డాక్టర్ ప్రదీప్ కి ఎచ్ఈఓ సురేష్ కి సూపర్వైజర్ . హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ కి ఎఎన్ఎమ్ భాగ్యలక్ష్మి , హేమలత. ఇతరులు వరికోల్ ప్రజలను టీకాలు వేయించడం సహకరించిన ఆశా కార్యకర్తలకు గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా వరికొల్ గ్రామ ప్రజల తరఫున గ్రామ సర్పంచ్ సాదు నిర్మల సమ్మిరెడ్డి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యుత్ అమరవీరుల పోరాట ఫలితమే నేటి ఉచిత విద్యుత్ పథకం



- సిపిఎం జిల్లా నాయకులు సోమ సత్యం

పాలకుర్తి:(జనగామ)నేటిధాత్రి, విద్యుత్ అమరవీరుల పోరాట ఫలితమే నేడు ఉచిత విద్యుత్ పథకం అమలు అవుతుందని సిపిఎం జిల్లా నాయకులు సోమ సత్యం,మండల కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని చాకలి ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా 2000 సంవత్సరంలో ఆగస్టు 28న హైదరాబాదులోని బషీర్బాగ్లో పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించాలని కరెంటు ప్రైవేటుపరం చేయొద్దని జరిగిన పోరాటంలో ఆనాడు ముఖ్యమంత్రి నాయకత్వంలో బషీర్ బాగ్ లో కాల్పులు జరగడం వలన వామపక్ష పార్టీల నాయకులు విష్ణువర్ధన్. బాలస్వామి. రామకృష్ణ పోలీస్ కాల్పుల్లో చనిపోయిన టువంటి రోజు కాబట్టి వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని వారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణలు ముందుకు తీసుకొచ్చి మోటార్ స్టార్లకు మీటర్లు పెట్టడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటారని వారన్నారు.విద్యుత్ సంస్కరణలు తీసుకు రావడం వల్ల రైతుల మీద ప్రజల మీద విపరీతమైన భారాలు పడే పరిస్థితి వచ్చిందన్నారు. గత తొమ్మిది నెలలుగా రైతులు ఢిల్లీ నడిబొడ్డున నూతన వ్యవసాయ వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఆందోళన చేస్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థ బిల్లును రాష్ట్రంలో అమలు కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మాచర్ల సారయ్య, మూస్కు ఇంద్రారెడ్డి,బెల్లి సంపత్,పని కార భాస్కర్, బెల్లి సతీష్, నాయిని శ్రీను, భాష బోయిన సారయ్య, భాష బోయిన సంపత్, ఒగ్గు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక పాలకుల కుట్రలను తిప్పి కొట్టండి

- సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



కేసముద్రం (మహబూబాబాద్), నేటి ధాత్రి:కేంద్రంలోని మోదీ సర్కార్ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రజలను మభ్య పెడుతూ తమ పబ్బం గడుపుకుంటున్న పాలకుల విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈరోజు కేసముద్రం మండలం లోని హరిహర గార్డెన్లో మోడెం వెంకటేశ్వర్లు, జల్లే జయరాజు, వేల్పుగొండ సావిత్రమ్మ ల అధ్యక్షతన జరిగిన సిపిఎం కేసముద్రం మండల ఐదవ మహాసభ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామ్రేడ్ సాదుల శ్రీనివాస్ ప్రసంగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీల కౌగిలిలో చేరి ప్రధానంగా వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు మూడు రైతు వ్యతిరేక చట్టాలు చేసిందన్నారు. అదేవిధంగా లాభాల బాటలో నడుస్తున్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేట్ కంపెనీల కు కట్టబెట్టడం అత్యంత శోచనీయం అన్నారు. కార్మిక చట్టాల సంస్కరణల పేరుతో 44 చట్టాలను నాలుగు కోడలుగా కుదించి కార్మిక వర్గాన్ని తీవ్రమైన నష్టాలకు గురిచేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో పోడు రైతుల పై ఫారెస్టు అధికారులు పోలీసులతో కలిసి రైతులను భయానక వాతావరణం సృష్టించడం ఎంతవరకు సమంజసమన్నారు. రైతులందరికీ 2005 అడవి హక్కుల చట్టం వర్తింపజేసి హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా గా కేసముద్రం మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అట్టి భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ ను పునరుద్ధరించాలన్నారు. ప్రజలకు వాహనదారులకు ఇబ్బందికరంగా ఉన్నటువంటి రైల్వే అండర్ బ్రిడ్జి ని వేరేచోట నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి రాజన్న, సీనియర్ నాయకులు మారుతి నేని పాపారావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బొబ్బల యాకుబ్ రెడ్డి, చాగంటి కిషన్, కావటి నరసయ్య, ఆవుల వెంకన్న, కదిరి రాజు, పుట్ట ముత్తయ్య, ముద్ర కోలా శ్రీను, లకావత్ బాలు, ముద్ర కోలా సారయ్య, రాములు, తాడబోయినశ్రీశైలం, పోత బోయిన ఉప్పలయ్య, సుంకరి వెంకన్న, గంజి సంజీవరెడ్డి, తోట సోమయ్య, బుర్ర సాయిలు, ఆవుల ఉప్పలయ్య, తోట యాకమ్మ, కంచ శ్రీను, పత్తిపాక సులోచన, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నడికూడ నేటి ధాత్రి: ఈరోజు మండలంలోని వరికోలు గ్రామంలో పరకాల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి గౌరవనీయులు శ్రీ ఇనుగాల వెంకట్రాంరెడ్డి ఆదేశాల మేరకు వరికోలు గ్రామంలో నడికూడ మండల కో-ఆర్డినేటర్ శ్రీ బుర్ర దేవేందర్ ఆధ్వర్యంలో వరికోలు గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా దేవు రమేష్, ఉపాధ్యక్షులుగా రామంచ లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా దొగ్గల అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్గా పోశాల రాజేందర్, సలహాదారుగా కానలా మధుకర్, కార్యదర్శిగా ఓరుకంటి కూమారస్వామిని మరియు కోశాధికారిగా బోళ్ల ఓదెలును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు మరియు తదితరులు పాలుగొనడం జరిగింది.

# కళాశాలఫీజుల దోపిడీ పై చర్యలేవి



నర్సంపేట, నేటిధాత్రి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ వరంగల్ ఉమ్మడి జిల్లాల స్టూడెంట్ ఫర్ సేవ కన్వీనర్ తేజావత్ శ్రీకాంత్ మాట్లాడుతూ పాఠశాలలు కళాశాలలు ప్రారంభించడాని ఏబీవీపీ స్వాగతిస్తుంది కానీ ప్రభుత్వం ఫీజులు నియంత్రణకు ప్రైవేట్ పాఠశాలలు లోపలికి నివారణకు చర్యలు తీసుకుంటుందో లేదో అని వెల్లడించాలని డిమాండ్ చేశారు ఒకవైపు కరోనా పరిస్థితులు ఆందోళనకరంగా ఉంటే ప్రభుత్వం ఆగమేఘాల మీద పాఠశాల కుల ప్రారంభించడానికి గల కారణాలు ఏంటి తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కార్పొరేట్ శక్తులు ఒత్తిడి మేరకే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనుమానం అనుమానం వ్యక్తం చేశారు. చిన్న మధ్యతరగతి పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలనిపేద మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడకుండా నిర్దిష్టమైన ఫీజుల వివరాలను ప్రభుత్వం ఖరారు చేయాలనీ,అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బందికి గురి చేస్తున్న పాఠశాలలు కళాశాలలపై చర్యలు తీసుకొని వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నగర కార్యదర్శి కోరే రాజు, సంయుక్త కార్యదర్శి సముద్రాల అఖిల్ ,రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల శానిటేషన్ పనుల తనిఖీ



చిట్యాల,నేటిధాత్రి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో శనివారం రోజున మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల లైన సాంఘిక సంక్షేమ పాఠశాల, కస్తూర్బా గాంధీ స్కూల్ మరియు ఎస్సీ హాస్టల్ బీసీ హాస్టల్ లలో జరుగుతున్నా శానిటేషన్ పనులను తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుండి పాఠశాలల ప్రారంభం అవుతున్నాయి కనుక పరిశుభ్రంగా పరిసరాలను ఉంచాలని తరగతి గదులను మరియు భోజన శాలలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు, ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులకు వార్డెన్ లను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య పంచాయతీ కార్యదర్శి శంకర్రావు తదితరులు పాల్గొనడం జరిగింది,

నేటిధాత్రి

వరంగల్ హన్మకొండ

29-08-2021 ఆదివారం

# ఆక్రమ కట్టడాల కూల్చివేత

**వరంగల్, నేటిధాత్రి:** కాజీపేట ప్రాంతంలో పలు డివిజన్లలో అక్రమ కట్టడాలను బల్దియా టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలసి అధికారులు శనివారం కూల్చివేతలు చేపట్టారు. ఖాజీపేట 62. వ డివిజన్ ప్రాంతంలో 30 ఫీట్ రోడ్డు ఆక్రమించి నిర్మించిన బిల్డింగ్ బాల్కనీ తొలగించారు. అలాగే 60.వ డివిజన్ ప్రాంతంలో ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా రోడ్డు ఆక్రమించి నిర్మిస్తున్న స్లాబ్ పిల్లర్స్ ను. మరియు టీచర్స్ కాలనీ ఫేస్-2 లో 40 ఫీట్ రోడ్డు ఆక్రమించి నిర్మించిన కాంపౌండ్ గోడలను మెట్లను తొలగించారు. అలాగే ఎన్జీవోస్ కాలనీ రోడ్ లో పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాన్ని జెసిబి సాయంతో నేలమట్టం చేయడం జరిగింది నిర్మాణాలు కొన్నింటిని కూల్చివేయించారు. మిగతా నిర్మాణాలను 24 గంటల్లోపు తీసేయాలని లేని పక్షంలో వాటిని కూల్చివేసి క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని అసిస్టెంట్ సిటీ ప్లానర్ కడారి సుష్మ పేర్కొన్నారు. నిబంధనలు పాటించని పక్షంలో కఠినంగా వ్యవహరించాల్సి వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ కడారి సుష్మ, బిక్షపతి, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్,ప్రవీణ్ బాబు,శ్రావణి, అడిషనల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శైలేందర్, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి రాజశేఖర్,



పోలీస్ సిబ్బంది వైన్. మెన్ లు మరియు డి ఆర్ ఎఫ్ సిబ్బంది ఇతర సిబ్బంది ఉన్నారు..

# విమర్శిస్తే ఊరుకునేది లేదు

**హన్మకొండ,నేటిధాత్రి:** టీఆర్ఎస్ పార్టీని కానీ టిఆర్ఎస్ నాయకులను గానీ విమర్శిస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ బిజెపి నాయకులను హెచ్చరించారు ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ . హన్మకొండలోని కుడా కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చెక్కులు పంపిణీ చేశారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ బీజేపీ నాయకులు అవాకులు చెవాకులు పేలుతున్నారన్నారు. రాజకీయాల కోసం సభలు పాదయాత్రలు చేసి వాళ్ల పార్టీల్లో తమ స్థానాలను పదిల పరుచుకోవడానికే ఉపయోగపడుతుంది తప్పా వారు చేసే పాదయాత్రలు మీటింగ్లతో ఒరిగేదేమీ లేదన్నారు. . దళితుల సంక్షేమం వారి అభివృద్ధి కోసం దళిత బందు పథకం పెడితే ఓర్వలేకపోతున్నారని చాతనైతే బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం ద్వారా దళిత బందు పథకాన్ని దేశవ్యాప్తంగా అందించాలన్నారు. మా నాయకులు కార్యకర్తల జోలికొస్తే ఊరుకునేది లేదని మీరు పాదయాత్రలు మోకాలు యాత్రలు చేసినా ప్రజలు కాంగ్రెస్ బీజేపీ పార్టీలను నమ్మరన్నారు....మరో ఇరవై సంవత్సరాలు తెలంగాణలో కెసిఆర్ కెటిఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి



ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు

# చదువుకునే వారికి ఓపెన్ స్కూల్ ఓ వరం

## జిల్లా ప్రభుత్వ పరీక్షల అధికారి సృజన్ తేజ

**వరంగల్ జిల్లా ప్రతినిధి,నేటిధాత్రి:** ఆగిపోయిన చదువు తిరిగి కొనసాగించాలనుకునే వారికి ఓపెన్ స్కూల్ ఓ వరమని వరంగల్ జిల్లా ప్రభుత్వ పరీక్షల అధికారి సృజన్ తేజ అన్నారు. ప్రస్తుత 2021-22 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్ అడ్మిషన్ల కార్యక్రమాన్ని హన్మకొండ డైట్ కళాశాలలో సుమన్ తేజ ప్రారంభించారు. అనంతరం వరంగల్ ,ములుగు జిల్లాల ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల కో ఆర్డినేటర్ ల ఓరియేంటేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజన్ తేజ మాట్లాడుతూ మధ్యలో చదువు మానేసిన విద్యార్థులు వారి యొక్క విద్యార్హతలు పెంపొందించుకునేందుకు ఓపెన్ స్కూల్ దూరవిద్యా విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని, పదవ తరగతిలోపు చదువు మానివేసిన విద్యార్థులు ఒకే సంవత్సరంలో పదో తరగతిని అదేవిధంగా పదవ తరగతిపాసై ఇంటర్మీడియట్ చేయలేని విద్యార్థులు ఒకే సంవత్సరంలో ఇంటర్మడియట్ విద్యను పూర్తి చేయవచ్చని, ఈ ఓపెన్ స్కూల్ డ్రాప్ అవుట్ విద్యార్థులందరికీ ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ మురాల శంకర్ రావు మాట్లాడుతూ ఎలాంటి అపరాధ రుసుము లేకుండా సెప్టెంబరు 10వ తేదీ వరకు అపరాధ రుసుముతో సెప్టెంబరు 23 వ తేదీ వరకు అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపారు. జిల్లా పరిశీలకురాలు తిరుమలారెడ్డి మాట్లాడుతూ అడ్మిషన్ లు పొందే విద్యార్థులు ఆన్ లైన్ చేసేటప్పుడు తప్పులు లేకుండా చూడాలని కోఆర్డినేటర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రాస్పెక్టస్, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్లు అజయ్ బాబు,ప్రభాకర్,విష్ణువర్ధన్,రమేశ్,వెంకటయ్య ,ఓపెన్ స్కూల్ సెక్షన్ ఇంచార్జీ సొమయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పోలీస్ ప్రజావాణిలో భాధితులకు భరోసా

**డెస్క్,నేటిధాత్రి:** పోలీస్ ప్రజావాణిలో ఫిర్యాదులు చేసేందుకు పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు తరలి వస్తున్న బాధితులకు వరంగల్ పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి భరోసా కల్పిస్తున్నారు.గత గురువారం నిర్వహించాల్సిన ప్రజావాణి కొన్ని అనివార్య కారణాలతో ప్రజావాణిని రద్దు కావడంతో నేడు వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజావాణి నిర్వహించారు. ఈ ప్రజావాణికి వరంగల్ కమిషనరేట్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి మొత్తం 42 ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను పోలీస్ కమిషనర్ అందజేసారు. వచ్చిన ఫిర్యాదుల్లో భూతగాదా, కుటుంబ తగాదాలు, భార్యభర్తల తగాదాలు మరియు శాంతి భద్రలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను సానుకూలంగా వినడంతో పాటు వచ్చిన ఫిర్యాదుపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ మాట్లాడి చట్టాలకు లోబడి సమస్యను త్వరితగతిన పరిష్కరించి భాధితులకు న్యాయం చేకూర్చాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించడం జరిగింది.నేడు అందిన ఫిర్యాదులో ప్రధానంగా సామాజిక మాద్యమాలను వేదిక చేసుకోని ఒక యువకుడు మైనర్ బాలికను వేధిస్తున్నట్లుగా ఫిర్యాదు రావడంతో స్పందించిన పోలీసు కమిషనర్ ఈ ఫిర్యాదుపై తక్షణమే విచారణ చేపట్టి సదరు యువకుడిపై కేసు నమోదు చేయాల్సిందిగా అదేశించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు శాంతి భద్రతలకు సంబందించి ఎలాంటి సాయం కావాలన్న తక్షణమే డయల్ 100కు సమాచారం అందించాలని అదే విధంగా మహిళపట్లగాని, విధ్యార్థునుల పట్ల ఎవరైన లైంగిక వేధింపులకు గురిచేస్తునట్లుయితే వెంటనే వరంగల్ కమిషనరేట్ షీ టీం నంబర్ 7382294058కు సంప్రదించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ ప్రజావాణిలో ఇనెన్స్ స్పెక్టర్ హన్నన్, ట్రిపుల్ సి ఇంచార్జ్ ఎఎస్.ఐ పులిశ్రీలత, సిసి వేణుగోపాలరావు పాల్గొన్నారు.



భరోసా కల్పిస్తున్న వరంగల్ పోలీస్ కమిషనర్

# పాస్టర్ హానీ జాన్సన్ ను విడుదల చేయాలి

**కాజీపేట, నేటిధాత్రి:** అక్రమంగా అరెస్ట్ చేసిన పాస్టర్ హనీ జాన్సన్ ను వెంటనే విడుదల చేయాలని టీసీఎఫ్ అధ్యక్షులు రెవ.డా. దామెర ఐజాక్ డిమాండ్ చేశారు. శనివారం కాజీపేటలోని మీడియా పాయింట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాస్టర్ హనీ జాన్సన్ పై పెట్టిన కేసులను తీవ్రంగా ఖండిస్తున్నామని, హానీ జాన్సన్ కు వెంటనే బెయిలు మంజూరు చేయాలని కోరారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించార ఈ కార్యక్రమంలో రెవ.జి. రవికుమార్, రెవ. మంద జోసెఫ్ ప్రభాకర్,ఆర్చ్ బిషప్ జాన్ మార్కండేయ, కెఎం.శాంసన్, రెవ. లూథర్, వినయ్, పోలేపాక ఇమ్మానియేల్, దీన దయాల్ తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యేను కలిసిన దసరా ఉత్సవ కమిటి

**వరంగల్, నేటిధాత్రి:** రానున్న దసరా పండుగ నేపధ్యంలో ఉర్సు రంగలీలా మైదానంలో ఏర్పాటు చేయబోయే ఉత్సవాల గురించి దసరా ఉత్సవ కమిటి నాయకులు


DASARA UTSAVA COMMITTEE



శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మర్యాద పూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లాడుతూ కమిటీ సభ్యులను ఈ సంవత్సరం నిర్వహించే సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలుకు అన్ని ఏర్పాట్లు కమిటీ చేసుకోవాలిని కరోనా తీవ్రతను బట్టి తగిన నిర్ణయం తీసుకుం టామని, ఇందుకు ప్రభుత్వ అధికారులతో కూడా తాను చేర్చించి నిర్ణయం తీసుకుం టానని తెలిపారు. ఈ కార్యక్రమం లో దసరా ఉత్సవ కమిటి అద్యక్షుడు నాగపురి సంజయ్ బాబు,ప్రధాన కార్యదర్శి బండి కుమారస్వామి,ప్రోగ్రాం కన్వీనర్ వద్నాల నరేందర్,కోశాదికారి మండ వెంకన్న గౌడ్,ఉపాద్యక్షులు వంగరి కోటి,మేడిద మదుసూదన్,వెల్ది శివమూ ర్తి,కార్యనిర్వహణ కార్యదర్శి దమరకొండ వెంకటేశ్వర్లు,వొగిలిశెట్టి అనీల్,పొగాకు సందీప్ గౌడ్,కార్యదర్శులు సుంకరి సంజీవ్,ఎల గందుల సుదాకర్,బజ్జూరి వాసు,పూదరి అజయ్,నాగపురి అశోక్, ఆర్గనైజర్ నాగపురి మహేష్,నాగపురి సంతోష్,గట్టు రమేష్,మఠం రాజు,నరిగె శ్రీను,బత్తిని రవిచందర్, పూజారి విజయ్,బైరగోని మనోహర్,మోడెం రాజశేఖర్,కస్తూరి వంశి, ఎలగందుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఫైనాన్సర్ల వేదింపులు తట్టుకోలేక ఆటోకు నిప్పు

## నిరసన వ్యక్తం చేసిన ఆటో డ్రైవర్ బైట్ శ్రీనివాస్

**సుబేదారి(హనుమకొండ జిల్లా)నేటిధాత్రి:** వరంగల్ కలెక్టర్ ఆఫీస్ సమీపం కాళోజీ సెంటర్ లో తన ఆటోకు నిప్పు పెట్టి దహనం చేసుకుంటూ నిరసన వ్యక్తం చేసిన ఓ ఆటో డ్రైవ ర్.బాదితుడు బైట్ శ్రీనువాస్ గుండ్లసిం గారం.. .హన్మకొండ జిల్లా.. ఫైర్ ఇంజన్ సహాయంతో అదుపులోకి వచ్చిన మంటలు పూర్తిగా దగ్దం అయిన ఆటో.విచారణ చేపడుతున్న పోలీసులు.ఆటో డ్రైవర్ మాట్లాడుతూ...కరొనా ప్రభావంతో రోడ్డున పడ్డ మాకు ప్రైవేట్ ఫైనాన్సర్ల వేదిపంపులు పెరుగుతున్నాయి.నాలాంటి వారు చాలమంది ఆటో డ్రైవర్లు ఫైనాన్సర్ల వేదింపులకు నరకం అనుభవిస్తున్నారని,కాబట్టి నాల ఇంకెవ్వరిని ఫైనాన్స్ వారు ఇబ్బంది పెట్టకుండా పోలీస్ వాళ్లు చూడాలనే ఇలా చేసా,దయచేసి ఫైనాన్స్ ఆర్థిక సమస్యలు ఉన్న వారికి పోలీసులు ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# రాష్ట్ర స్థాయిలో వరంగల్ జిల్లా ఖ్యాతిని చాటాలి



**కాజీపేట, నేటిధాత్రి:** సిద్దిపేటలో ఈ నెల 29 నుంచి 31వరకు జరుగు రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఖో ఖో క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చి రాష్ట్ర స్థాయిలో వరంగల్ జిల్లా ఖ్యాతిని చాటాలని జనగామ డీసీసీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అన్నారు. సోమిడిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లా జూనియర్ బాలబాలికల ఖోఖో శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాఘవరెడ్డి హాజరై క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ జక్కుల రవిందర్ యాదవ్, గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్, సుధాకర్, పెద్దపల్లి విజయ్, విద్యాసాగర్, మద్దెల శోభారాణి, మానస, అర్చన, దోమ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు కోవిడ్ వ్యాక్సినేషన్ తీసుకోవాలి

## కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి,నేటిధాత్రి : హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ అపార్ట్మెంట్స్,నగర్,వార్డ్ కార్యాలయం నందు చేపట్టిన ఉచిత వాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా కాలనీ బస్తీలో వంద శాతం వాక్సినేషన్ పూర్తిచే సినందుకు అధికారు లను,సిబ్బందిని అభినందించారు. అనంతరం చందానగర్ హెల్త్ ఆఫీసర్ కార్తిక్ ,నోడల్ అధికారి డి.ఈ సురేష్ ,ఎన్.అర్.పి మహేష్ స్థానిక నాయకులతో కలిసి కోవిడ్ సర్టిఫికేట్ ను స్థానిక కార్పొరేటర్ పూజిత గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో వంద శాతం వాక్సినేషన్ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని,కరోన వ్యాధిని అరికట్టేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,విధిగా మాస్కులు ధరించాలని,భౌతిక దూరం పాటించాలని,తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని,ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న కోవిడ్ వాక్సినేషన్ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కనకమమిడి వెంకటేష్ గౌడ్, సంతయ్య,ప్రవీణ్ గౌడ్,శ్రీనివాస్,ఉమామహేశ్వర,జితేందర్ రెడ్డి,భూషణం,అశోక్,రవి,నరేష్,కోటేశ్వర,శ్రావణ,మహిళలు పద్మ,శాంతి,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు..




# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

**కాజీపేట, నేటిధాత్రి:** గ్రేటర్ వరంగల్ పరిధిలోని 46వ డివిజన్ యాదవ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శనివారం కార్పోరేటర్ మునిగాల సరోజన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతు 46వ డివిజన్ ను అన్ని విధాలా అభివృద్ధి చేయుడానికి అహర్నిశలు కృషిచేస్తానని అన్నారు. పార్టీలకతీతంగా అందరం డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుదామని, ప్రజలు తనకు సహకరించాలని కోరారు. పనుల్లో అవకతవకలకు తావులేకుండా, నాణ్యమైన రోడ్లు వెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమం లో తెరాస నాయకులు మునిగాల శ్రీకాంత్, బొల్లికొండ వినోద్ కుమార్, నర్మెట్ట బిక్షపతి, రోహిత్, సైట్ ఇంజనీర్ సాధిక్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఓర్సు సాంబరావు

**కాజీపేట,నేటిధాత్రి:** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కాజీపేట కు చెందిన ఓర్సు సాంబరావును జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నియమించినట్లు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు అలకుంట్ల ఎల్లయ్య ప్రకటించారు. శనివారం కాజీపేటలోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా బీసీల హక్కుల కోసం ఓర్సు సాంబరావు చేస్తున్న కృషిని గుర్తించి ఆర్.కృష్ణయ్య సాంబరావును రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా ఓర్సు సాంబరావు పోరాటాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా ఓర్సు సాంబరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పదవిని అప్పగించిన సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, జాతీయ ఉపాధ్యక్షులు అలకుంట్ల ఎల్లయ్యలకు కృతజ్ఞతలను తెలియచేశారు. రాష్ట్రంలోని బీసీలందరిని ఏకతాటిపైకి తెచ్చి బీసీల హక్కుల కోసం ఉద్యమిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.




www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube
జర్నలిస్టులకు
ఆహ్వానం
నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు
కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888

## వాడుక భాష ఖ్యాతి ప్రపంచానికి చాటాలి

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ తల్లి పాల వంటి స్వచ్ఛమైన తెలుగు వాడుక భాషా ఖ్యాతిని ప్రపంచానికి చాటాలని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ పిలుపునిచ్చారు .శనివారం సుబేదారి లోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ మామిడి లింగయ్య అధ్యక్షతన అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవం జరిగింది ఈ సందర్భంగా వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలుగు భాష ఉన్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు .తెలుగు భాష గొప్ప తనాన్ని భాష అని అభివర్ణించారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారని పేర్కొన్నారు .మాతృభాష కాపాడేందుకు అందరూ పాటుపడాలని చెప్పారు. తెలుగు భాష గ్రాంధిక వ్యవహారాలను దుడ్డు కర్రతో కొట్టి వ్యవహారిక భాషను ప్రజల్లోకి తెచ్చిన పితామహుడు గిడుగు రామ్మూర్తి అని వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక భాష విశ్వవిద్యాలయం అని కొనియాడారు. పిడుగు ఆశయాలు అమలు కోసం పాట పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలత ,ఏ ఆర్ కృష్ణయ్య తెలుగు విభాగం అధ్యాపకులు .కళాశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన పోలీసులు



చిట్యాల,నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోని నవాబుపేట గ్రామంలో శనివారం రోజున 7వ హరితహారంలో భాగంగా నవాబుపేట గ్రామంలో చిట్యాల ఎస్ ఐ వీరభద్రరావు ఆదేశాల మేరకు చిట్యాల పోలీస్ ల ఆధ్వర్యంలో కానిస్టేబుల్ సురేష్ హోంగార్డ్ ప్రసాద్ మొక్కలు నాటటం జరిగింది ఈ కారేక్రమంలో సామాజిక సేవా వ్యవస్థాపకులు సర్వ శరత్ కుమార్ గ్రామ కార్యదర్శి సుచరిత గారు సిబ్బంది యువత వినయ్ మహేష్ ప్రవీన్ ప్రనయ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సురేష్ కానిస్టేబుల్ మాట్లాడుతూ మొక్కల సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు మరియూ సైబర్ నేరాల గురించి డయల్ 100 పైన గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు .

## సమన్వయ కర్తగా ఈక విజయ్ కుమార్



కొత్తగూడ, నేటి ధాత్రి. ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, కొత్తగూడ మండల కమిటీ అత్యవసర సమావేశం ఐ టి డి ఎ గెస్ట్ హౌస్ యందు ఏర్పాటు చేయగా సమన్వయ కర్తగా మండలం లోని సరసన పల్లి గ్రామానికి చెందిన ఈక విజయ్ కుమార్ ను ఏక గ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది .ఆదివారం రోజున కొత్తగూడ తుడుందెబ్బ మండల నూతన కమిటీ ని ఎన్నిక చేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు కొటేం ముఖర్జీ, ప్రధాన కార్యదర్శి ఆలూరి రాజుతెలియ జేశారు. ఈ సమావేశం లో సాంస్కృతిక కార్యదర్శి అల్లెం జంపయ్య, ఎఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంజ నర్సింగ రావు, సిద్ధ బోయిన సంజీవ్ , దారం వీరస్వామి, యాప సత్యనారాయణ పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసిన టిఆర్ఎస్వి నాయకులు ప్రదీప్రెడ్డి



కూకట్పల్లి ఆగస్టు 28( నేటి ధాత్రి న్యూస్ ప్రతినిధి)శనివారం గచ్చిబౌలీ సైబరాబాద్ కమీషనర్ కార్యాలయంలో నూతనంగా సైబరా బాద్ పోలీస్ కమిషనర్ గా నియమితులైన స్టీఫెన్ రవీంద్ర ఐపిఎస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిఆర్ఎస్వి యువ నాయకులు గుండ్లపల్లి ప్రదీప్రెడ్డి.అలాగే సైబరాబాద్ పోలీస్ కమిషనర్గా నియమించిన ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేసారుసైబరా బాద్ పోలీస్ కమిషనర్ గా నియమితులైన స్టీఫెన్ రవీంద్ర శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్వి యువ నాయకులు గుండ్ల

## సహాయనిధి చెక్కుల పంపిణీ



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నేటిదాత్రి ఆగస్టు28 ఇల్లంతకుంట మండలం అనంతగిరిగ్రామం లో సీఎంఆర్ సహాయ నిధి ఖర్చుల నిమిత్తం కి ప్రభుత్వం చెక్కుల పంపిణీ ఆసుపత్రి లో వైద్యం చేసుకున్న కొంత మందికి వారికి అయిన వైద్యం కర్చులు ప్రభుత్వం తరుపున ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేకర్ రావు సహాయ నిది ద్వారా ( సీఎంఆర్ఎఫ్) సహాయ నిమిత్తం మానకొండుర్ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ సహాయంతో ఈ రోజు సర్పంచ్ పల్లె నర్సింహా రెడ్డి బాధితులకు చెక్కులు అందజేశారు. కొలపూరి లింగయ్య 17,00,గుండా రాజేశ్వరి, 17,000,గుండా రాజేశ్వరి,16,000, గుండా రాజేశ్వరి.24,000 ~57,000, కునవెని పద్మ 18,000 ,కొలపురి వినోద్ 44,000మొత్తం 1,36,000 రూపాయల చెక్కుల పంపిణీ చేశారు. ముఖ్య మంత్రి సహాయ నిది నుంచి మాకు ఈ సహాయం అందించిన ముఖ్య మంత్రి కి మరియు మానకోండుర్ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ కి చెక్కులు అందుకున్న వారు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటుగా ఎంపిటిసి వర్షరాం గౌడ్ ,ఉప సర్పంచ్ బుర్ర బాలకిషన్,నాయకులు తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డి ముత్యం రెడ్డి, టెంపుల్ చైర్మన్ రాజారామ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుటుంబానికి జర్నలిస్టుల సహాయం



చిట్యాల, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాలమండల కేంద్రానికి చెందిన భైరం రామ్ చందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు . శనివారం రోజున టీయూడబ్ల్యూజే ( ఐజేయూ ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు సామంతుల శ్యామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతం సతీష్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల రవితేజ (చిరు ), సహాయ కార్యదర్శి గుర్రం చందు ల చేతుల మీదుగా 50 కిలోల బియ్య%శీ% అందజేశారు.

## సంస్మరణ సభన విజయవంతం చేయాలి



దుగ్గొండి, నేటిధాత్రి :మాలమహనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన దాసరి శ్యామ్ రాజు అకాల మరణం పట్ల నేడు నర్సంపేట పట్టణంలో నిర్వహించే సంస్మరణ సభన విజయవంతం చేయాలని మాలమహనాడు వరంగల్ జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు అన్నారు. దుగ్గొండి మండలంలోని మైసంపల్లి గ్రామంలో మాలమహనాడు ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు ఈద విజేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సాధు నర్సింగరావు మాట్లాడుతూ మాలమహనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన దాసరి శ్యామ్ రాజు గత 3 నెలల క్రితం గుండె పోటుతో ఆకస్మిక మరణంచారాని అన్నారు. కావున మాలమహనాడు నాయకులు,మేధావులు, కార్యకర్తలు, మహిళలు మాల యువజనులు, విద్యార్థులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ సంస్మరణ సభను విజయవంతం చేయాలని మాలలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు, జిల్లా కార్యదర్శి కున్నామల్ల కమలాకర్, చెన్నారవుపేట మండల అధ్యక్షుడు కడగండ్ల యాకయ్య, గ్రామ అధ్యక్షుడు కోడి కృష్ణాకర్, ఈద బాలరాజు, నీలం సూరయ్య, కన్నన్, ఈద సదానందం, ప్రభాకర్, విజయలత,లక్ష్మీ, రాజేశ్వరి, సంభోజి రాజేష్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం కావాలి



నెక్కొండ,నేటిధాత్రి: మండల ంలోనిస్థానికసిపిఎం కార్యాల యంలో ఈ సంవత్సరం అధిక వర్షాలవల్లప్రభుత్వ వైద్యాధికారు లు మండలంలోని గ్రామాలు తండాలలో గల ప్రజలకు ప్రబలుతున్న సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రాథమికస్థాయిలోనే నిర్మూలి ంచాలని సిపిఎం పార్టీ నెక్కొండ మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్న విజ్ఞప్తి చేశారు.నెక్కొండ అలంఖానిపేట లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల పట్ల శ్రద్ధ వహించి హెల్త్ సూపర్వైజర్ లను ఏఎన్ఎం లను మరియు ఆశ వర్కర్ లను ప్రతి ఇల్లును పర్యవేక్షించి తగిన చికిత్సలు చేయాలని వైద్య అధికారులకు పత్రిక ల ద్వారా తెలియజేస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో పలువురు సి.పి.ఐ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## బీసీ బంద్ పథకాన్ని అమలు చేయాలి



హుజుర్నగర్, నేటిధాత్రిబీ కెసిఆర్ బిసి బంద్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ రూరల్ మండల అధ్యక్షులు నేలపట్ల అంజయ్య గౌడ్ కోరారు. శనివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలలో కూడా అనేక మంది నిరుపేదలు ఉన్నారన్నారు. బీసీలు విద్య, వైద్య ,ఉపాధి రంగాలలో ఇప్పటికీ వెనుకబడి ఉన్నారన్నారు. బిసి బంద్ పథకాన్ని వెంటనే ప్రకటించకపోతే బీసీల ఆగ్రహానికి టిఆర్ఎస్ గురికాక తప్పదని హెచ్చరించారు. బీసీల అభ్యున్నతికి వారి సమస్యల పరిష్కారం కొరకు తెలుగుదేశం పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చల్లా వంశీ, సీనియర్ నాయకులు కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్, ఐలా వెంకన్న గౌడ్, దొంతగాని సోములు, దొంతగాని వెంకటేశ్వర్లు, టి.యన్.టి.యు.సి నాయకులు జింకల కృష్ణ, బీసీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ తారక్, కాలింగ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సహాయనిధి చెక్ అందచేసిన హర్షిని చంద్ర శేఖర్



రామన్నపేట నేటిదాత్రి యాదాద్రి జిల్లారామన్నపేట మండల కేంద్రానికి చెందిన పలసం పరశురాం గారికి రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్ళు కోల్పోయి ప్రయివేట్ హాస్పటల్ లో వారి యొక్క ఆసుపత్రి బిల్లులను వీరి ఫైల్ను గౌరవ భువనగిరి పార్లమెంట్ సభ్యులు కొమట్టి రెడ్డి వెంకట రెడ్డి గారికి దర్కసు చేసుకోవడం జరిగింది వారికీ మంజూరు అయిన సీఎం సహాయనిధి నుండి 90000 రూపాయల చెక్కను వారి కుటుంబానికి చెక్ అందచేయడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక ఎంపీటీసీ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ సేవలు బంద్ చేయడం వలన నిరుపేద కుటుంబాలు అనారోగ్యానికి గురై ఆసుపత్రి బిల్లులను కట్టలేని పరిస్థితికి గురికావడం జరుగుతుంది తక్షణమే రాష్ట్రప్రభుత్వం ఆరోగ్యశ్రీని తిరిగి అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఎవరైనా పేద ప్రజలు ఆస్పత్రికి వెళ్లినప్పుడు మీ ఆసుపత్రి బిల్లులు మా వద్దకు తీసుకు వస్తే గౌరవ పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి వద్ద నుండి మీ ఫైల్ ను దరఖాస్తు చేస్తామని అన్నారు అలాగే పలసం పరుశరాములు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారుఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శివనం చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులు నకరికల్ నియోజవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగాపురం ప్రవీణ్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బొడ్డు అల్లయ్య, వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ డైరెక్టర్ మహమ్మద్ అజీమ్ ఉద్దీన్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు గురజాల మహేష్ ఎన్ ఎస్ యు ఐ మండల నాయకుడు మహమ్మద్ ఆరిఫ్, దండుగుల సమ్మయ్య, లవణం సాయి, బుద్ద నరసింహ,మహమ్మద్ జామియా, మహమ్మద్ లతీఫ్, కల్లూరి శివ, మహమ్మద్ జల్లు, దగ్గుల లెనిన్,

## టిఆర్ఎస్ పార్టీ వెంట ఎరుకల కులస్తులు



వీణవంక. నేటి ధాత్రి వీణవంక ఎరుకల సంఘం ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు రేపు జరగబోయే ఉప ఎన్నికల్లో కేసీఆర్ బలపరిచిన శ్రీనివాస్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తానని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు తెలంగాణ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అట్టడుగు వర్గాలకు చెందిన ఎరుకల కులస్తులను గుర్తించిన వ్యక్తి కెసిఆర్ అని వారన్నారు కులవృత్తులను ప్రోత్సహించి కుటుంబాలలో వెలుగులు నింపారు ఎరుకల కులస్తులను గుర్తించి ఎరుకల బందు ఇవ్వాలని వారు కోరారు, మండల కేంద్రంలో లో కమ్యూనిటీ హాల్, మంజూరు చేయాలని వారు వేడుకున్నారు కార్యక్రమంలో లో టీఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోగికరు సుధాకర్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర కార్యదర్శి కోనేటి రాజు, సార్ల తిరుపతి, కొమురయ్య, కిరణ్, రాజయ్య, వెంకటేష్, తిరుపతి, సంపత్, స్వామి, తదితరులు పాల్గొన్నారు

## ఉత్సవ విగ్రహాల బహుకరణ



చిట్యాల, నేటిధాత్రి పరకాల వాస్తవ్యులు కందుకూరి శ్రీధర్-రోజా దంపతులు, కందుకూరి శ్రీనివాస్-విజయలక్ష్మి దంపతులు శనివారం రోజున నైన్ పాక గ్రామంలో సుప్రసిద్ధ అలయం నాపాక సర్వతోభద్ర దేవస్థానానికి దాదాపు 50000 వేల రూపాయల విలువ గల వేణుగోపాల స్వామి, రుక్మిణి సత్యదేవి ఉత్సవ విగ్రహాలను ఆలయ కమిటీ చైర్మన్ భీరవోలు రాంరెడ్డి,కి అందించినారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొర్రెల సాగర్ డైరెక్టర్ లు దుద్దుకూరి పుష్పలీల, చిన్నాల సుధాకర్,ఆలయ ప్రధాన అర్చకులు పెండ్యాల ప్రభాకర్ చారి,నాయకులు మారేళ్ల దేవేందర్ రెడ్డి, నాగుల సాంబయ్య,మెండు రవీందర్, ఎస్ఎంసిచైర్మన్ నందికొండ దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నివాళులర్పించిన పలువురు నాయకులు



నెక్కొండ, నేటిధాత్రి: మండల కేంద్రానికి చెందిన చొప్పరి సూరయ్య తల్లి ఆగమ్మ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ నెంబర్ ఘటిక అజయ్ కుమార్ ఆగమ్మ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించిన గా నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము మరియు నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ యాదవ్ లు నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ వైస్ ఎంపీపీ రామారావు పుండరీకం, మాజీ సొసైటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ వీరభద్రం, నాయకులు తోట సాంబయ్య, యాకయ్య, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.ఏ ఆర్థిక సాయం అందించిన సొంటి రెడ్డినెక్కొండ మండల కేంద్రానికి చెందిన చొప్పరి సూరయ్య తల్లి ఆగమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం తెల్లవారుజామున తుది శ్వాస విడి గా విషయం తెలుసుకున్న టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్, ఈదునూరి సాయి కృష్ణ, అడ్వకేట్ బండి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబం సభ్యులను పరామర్శించిన జడ్పీటీసీ



చిట్యాల, నేటిధాత్రి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోని జడలపేట గ్రామానికి చెందిన సీనియర్నాయకుడు,జడలపేట ఉప సర్పంచ్ బండారి శ్రీనివాస్ గారి తండ్రిగారు కీ. శే బండారి రామదాసు గారు నిన్న ఉదయం పరమపదించగా వారి చిత్ర పటం వద్ద నివాళీలు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన చిట్యాల జడ్పీటీసీ సభ్యుడు గొర్రె సాగర్ ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కామిడి రత్నాకర్ రెడ్డి, మెరుగు సారంగపాణి,అనుముల రమేష్,దామెర రాజు తదితరులు ఉన్నారు.

## అవయవ దానం - అత్యున్నతమైన దానం




తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్. పరికిపండ్ల అశోక్లి హసన్ పర్తి నేటిధాత్రి అన్ని దానాల్లోకెల్లా అవయవ దానం అత్యున్నతమైన దని, మానవ జన్మకు మహా అవకాశమని, నేత్ర దానం తో అంధుల్లో వెలుగులు, అవయవదానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షును, దేహ దానంతో భావి వైద్యుల పరిశోధనలకు ఉపయోగ పడవచ్చునని,ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలని తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాతీయ అవార్డు గ్రహీత- డా:అశోక్ పరికిపండ్ల పిలుపునిచ్చారు. శని వారం హసన్ పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ హైస్కూల్ లో కరస్పాండెంట్ ఆకుతోట రాంబాబు ఆధ్వర్యంలో ప్రపంచ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా జరిగిన నేత్ర అవయవ దానం పై అవగాహన కార్యక్రమంలో డాక్టర్. అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చనిపోయిన తర్వాత అవయవాలను కాల్చడం ద్వారా బూడిద పాలు, మట్టిలో పాతడం ద్వారా మట్టిపాలు చేయకుండా అవయవ దానం చేసి చిరంజీవులుగా మిగిలి పోవాలని తెలిపారు. భారతదేశంలో 12 లక్షల మంది అంధులు ఇంతవరకు ప్రపంచాన్ని చూడలేక,నేత్ర దాతల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు.నేత్ర, ఆవయవ దానం లో తెలంగాణ రాష్ట్రం ప్రముఖ స్థాయిలో నిలుప డానికి వివిధ జిల్లాల నుండి,స్వచ్ఛంద కార్యకర్తలు కృషి అభినందనీయమని అన్నారు.అనంతరం పాల్గొన్న వారిచే నేత్ర,అవయవ దానం చేస్తామని ప్రణామం చేయించారు, వారి వారి ప్రాంతంలో నేత్ర,అవయవ దానం పై కార్యక్రమాలను ఉధృతంగా ముందుకు తీసుకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుతోట ఊర్మిళ, సభీహా బేగం,ఎర్ర అరుణ, చంద్రగిరి సంధ్య, చిర్ర సుచిత్ర , జ్యోత్స్న, గోపరాజు సంధ్యారాణి,శోభారాణి,సహజ, సమ్మయ్య, ,శ్రీనివాస్,నరెందర్ లతో పాటు స్థానికులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో హైపోక్లోరైడ్ తో శానిటేషన్



చెన్నారావు పేట-నేటిధాత్రి:సెప్టెంబర్ 1వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థుల సౌకర్యం కొరకు లింగాపురం గ్రామ సర్పంచ్ తప్పేట రమేష్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల లోని అన్ని తరగతి గదులలో సోడియం హైపో క్లోరైడ్ తో పిచికారీ చేపించి పాఠశాల ఆవరణలో వున్న పిచ్చి మొక్కలు మరియు అనవసరం అయిన చెట్ల కొమ్మలు తొలగించి శుభ్రం చేపించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహనరావు,రవీందర్,ఎస్ఎంసీ చైర్మన్ నమిండ్ల సురేష్ ఉపాధ్యాయులు కేదారి,నందర్,కుమారస్వామి,రాజులోచన,బ్రహ్మాచారీ,రవి,గంగాధర్,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు విద్యార్థిని ఎంపిక



హసన్ పర్తి నేటిధాత్రి హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని ముత్యాల సరయు నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ బి.సునిత,కళాశాల అభివృద్ధి కమిటి కోశాధికారి చకిలం రాజేశ్వర్ రావు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ వారి నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ కు సరయు యంపిసి ఇ/మీ లో 2019-2021 విద్యా సంవత్సరంనకు గాను 946 మార్కులతో జిల్లా స్థాయి ర్యాంకు సాధించి ఆయా స్కాలర్ షిప్ లకు ఎంపక అయ్యారని ఈ స్కాలర్షిప్ తో విద్యార్థికి పిజి స్థాయి వరకు 70000రూ"లుఉపకారవేతనముఅందే అవకాశంవుందనితెలియజేసారు. ఈకార్యక్రమంలోకళాశాలఅధ్యాపకులు యం.కుమార్,ఐ.చాంప్లా,ఎల్.కొమురారెడ్డి,బి.సదానందం,డి.రఘురాం,యం.కమలాదేవి,పద్మారాణి,వి.సాయి ప్రసాద్,సైదులాసాహెబ్,సుమలత,మాధవి,సౌజన్య తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# తల వంచేది లేదు..!

# తిరిగి చూసేదిలేదు..!

## నిఖార్సైన వార్తల ప్రయాణంలో ప్రజల పక్షాన ఇక మునుముందుకే...

www.netidhatri.com

నేటిధాత్రి ®

Webportal You Tube

త్వరలో..

## ఇక మన నేటిధాత్రి 24X7 యూట్యూబ్‌లో లైవ్ వీక్షించవచ్చు

## రెండు తెలుగు రాష్ట్రాల్లో...

అన్ని జిల్లా కేంద్రాల నుండి మరియు మండలాల వారిగా నేటిధాత్రి లో పని చేయుటకు అనుభవం కలిగిన రిపోర్టర్‌లు కావలెను.

మీ పూర్తి వివరాలతో ధరఖాస్తు ఈ క్రింది మెయిల్ ఐడికి పంపిచగలరు.



KATTA RAGHAVENDAR RAO

Chairman & Managing Director

## NETIDHATRI

TELUGU DAILY NEWS PAPER

## SHAKTI TELIVISION BROADCASTING INDIA PVT. LTD.,

Head Office :- Plot No. B-105, Varad Vinayak CHS, Sector - 50, Seawoods, Nerul West, Navi Mumbai, Tal-Nerul (Thane-Zone) - 400706.

Branch Office :- Somajiguda, Khairathabad Circle, Hyderabad

Cell : 8297779999, 9908658888

# hrnetidhatri@gmail.com

## ప్రచార ఆర్భాటాలతో పబ్బం గడుపుకుంటున్న పాలకులు




నర్సంపేట, నేటిధాత్రి :ఓట్లు సీట్లు అధికారమే పరమావధిగా పనిచేస్తున్న పాలకుల ప్రచార ఆర్భాటాలతో పేద మధ్యతరగతి ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని ప్రజా ఉద్యమాలే ప్రజాసమస్యల పరిష్కారం చూపుతామని ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. పార్టీ ముఖ్యకార్యకర్తల జిల్లా స్థాయి సమావేశం కేశెట్టి సదానందం అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ ప్రభుత్వరంగ సంస్థలను ఆస్తులను తాకట్టు పెట్టి ఇంకోవైపు నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతూపెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ విద్య వైద్యం నిరుద్యోగం కనీస వసతుల కల్పన మర్చిపోయి ఓట్లు సీట్లు అధికారం లక్ష్యంతో పాలన సాగిస్తున్నారని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రశ్నిస్తే నిర్బంధాన్ని ప్రయోగించి అక్రమ కేసుల్లో పెట్టడం దోపిడీ పాలకులు అలవాటుగా మారిందని చరిత్రలో ఉద్యమాలను అణచి వేసిన ఏ పాలన మనుగడ సాధించలేదని మోడీ కేసీఆర్ ప్రభుత్వాలకు సైతం అదే గతి పడుతుందని హెచ్చరించారు. కష్టజీవుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ప్రజా పోరాటాల నిర్వహించడమే ఏకైక మార్గమని అందుకు కార్యకర్తలు ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్రెడ్డి లకు ఘనంగా నివాళు లర్పించారు వారి ఆశయ సాధన కోసం ఉద్యమ స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్తామని ప్రతినబూనారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంభ బాబురావు, సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య, డివిజన్ సహాయ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ ,వివిధ మండలాల నాయకులు జన్ను రమేష్, మార్త నాగరాజు, గీసపాక కొమురయ్య, ఒంటేరు రాజు, వేంది రాజు, వంశీ, హేమేంద్ర, గ్లోరీ అనిల్, పున్నమి సునీత తదితరులు పాల్గొన్నారు.

## కౌంటర్ ఇచ్చిన టిఆర్ఎస్ పార్టీ



కొత్తగూడ, నేటి ధాత్రి.నిన్న కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్ పెట్టి టిఆర్ఎస్ పార్టీ మీద చేసిన విమర్శలకు సమాధానంగా ఓ డి సి ఎం ఎస్ వైస్ చైర్మన్ దేశి డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఏదైనా అభివృద్ధి జరిగింది అంటే అది టిఆర్ఎస్ పార్టీ ద్వారానే జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పింఛన్లు , రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ ఇలాంటి పథకాలు పెట్టి మండలంలో అభివృద్ధి జరిగిందంటే టిఆర్ఎస్ పార్టీ ద్వారానే జరిగిందని, కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన తీరుకు బదులుగా మాట్లాడడం జరిగింది. పది సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ మండలంలో ఏమి అభివృద్ధి చేసిందో చెప్పాలని, బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ పోడు భూముల పేరు చెప్పుకొని కొత్తగూడ, గంగారం మండలాలలో ఎంపీపీగా, జడ్పిటిసి గా గెలుపొందారు అని, పోడు భూములకు పట్టాలు ఇచ్చేది ఇది టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని దీనికి శాశ్వత పరిష్కారం చూపే ల టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఆలోచన చేస్తోందని ఏమి చేసినా అది టిఆర్ఎస్ పార్టీ ద్వారానే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన తీరు కు బదులుగా మండలంలో బట్టలు ఊడదీసి ఎవరిని కొడతారు ప్రజలు మధ్యకు వెళ్తే తెలుస్తుందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మన బోయిన వేణు మాట్లాడుతూ ఎంపీటీసీగా ఓడిపోయిన వారు కూడా అనుభవం గురించి మాట్లాడుతున్నారు అని గుర్తు చేశారు. మాకు రాజకీయ అనుభవం ఉన్నదని అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు ఏమి చేశారో చెప్పాలని అన్నారు. మండలంలో టిఆర్ఎస్ పార్టీ పని అయిపోయింది అని మాట్లాడుతున్నారని ఏ పార్టీ కాళీ అవుతుందో తెలుస్తుంది అని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు కొత్తగూడ ఎంపీటీసీ హలవత్ సాలుకి సురేష్, వేలు బెల్లి ఎంపీటీసీ మోకాళ్ళ రాణి,సాది రెడ్డి పల్లి ఎం పి టి సి ననుబోతుల స్వప్న లింగన్న యాదవ్ సర్పంచులు రేనయ తండ సర్పంచ్ బానోతు రమేష్ ,అజ్మీరా మంగమ్మ రవి నాయక్, మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, పశువుల గట్టయ్య , మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బానోతు వీరన్న, కోనాపురం ఉప సర్పంచ్ తక్కల పల్లి దేవేందర్ రావు, సింగిల్ విండో డైరెక్టర్లు సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడి ఎన్నిక



శాయంపేట, నేటిధాత్రి: అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగాఏకగ్రీవంగా ఎన్నికైన బొల్లపెల్లి ప్రసాద్. శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించిన,అధ్యక్షులుగా బొల్లపెల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులు కొంగర స్టాలిన్, కొంగర విజయ్, ప్రధాన కార్యదర్శిగా కొంగరి వినీత్, సహాయ కార్యదర్శి దుబాసీ రాజు, అంకేశ్వరపు అనిల్, కోశాధికారిగా మొగ్గం రాజు, సాంస్కృతికాధికారి కొంగరి నాగరాజు, క్రీడా విభాగం కునమల్ల వినయ్, నాళికే తరుణ్ గానూతన కమిటీనిఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బొల్లపెల్లి ప్రసాద్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై పోరాడతానని అన్నారు.

## తెరాసలో చేరిన ముదిరాజ్ కులస్తులు



నేటిధాత్రి కమలా పూర్ (హన్మకొండ)మండలములోని శని గరం గ్రామానికి చెందిన పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు శనివారం ప్రభుత్వ విప్ బాల్కసుమన్,పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి మండల ఇంఛార్జి పేరియాల రవీందర్ రావు ల సమక్షంలో తెరాసలో చేరారు.కెసిఆర్ ప్రభుత్వం ముదిరాజు ల అభివృద్ధికి చేస్తున్న కృషి పట్ల తెరాస లో చేరుతున్నట్లు ముదిరాజులు తెలిపారు. నాయకులు పరకాల సాంబయ్య, బండిరవీందర్,బండిఎల్లయ్య లతో పాటు పలువురు తెరాసలో చేరారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి




మహబూబాబాద్, నేటిధాత్రి: దేశాభివృద్ధికి విద్యారంగం గుండెకాయలాంటిదని, విద్యతోనే దేశ ప్రగతి సాధ్యమని అలాంటి కీలక రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని టి పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు అన్నారు. ఈరోజు టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో మైస శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమస్యల సుడిగుండంలో చిక్కుకొని, మానసిక ఒత్తిడితో, సంఘర్షణతో పనిచేస్తున్నారని ఉద్యోగుల ప్రభుత్వంగా చెప్పుకొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడేళ్లుగా ఏనాడు సమీక్ష జరగకుండా, సమస్యలను పరిష్కరించకుండా, కల్లబొల్లి కబుర్లు చెబుతూ అరచేతిలో వైకుంఠం చూపుతున్నాయన్నారు. తద్వారా విద్య అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏకగ్రీవ సర్వీస్ రూల్స్ లో లేకపోవడం మూలంగా గత రెండు దశాబ్దాలుగా పర్యవేక్షణ అధికారులు ఖాళీలు భర్తీ చేయకపోవడంతో ఆలస్యం అయిందన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నిత్యవసర ధరల పెరుగుదల ఆధారంగా వేతన సవరణ కమిషన్ నియమించి పెరుగుదల శాస్త్రీయంగా చేపట్టాల్సిన తరుణంలో ముప్పై మూడు నెలలు ఆలస్యంగా అమలు చేయడం, ఏడాది బకాయిలను రిటైరయ్యాక ఇస్తామనడం, చివరకు ఉద్యోగం విరమణ చేసిన వారికి పిఆర్సీ బకాయిలను 36 నెలల వాయిద్యాలుగా చెల్లించమనడం హాస్యాస్పదం అని అన్నారు. ఆమోదయోగ్యంగా లేని విధానాలతో కాలాన్ని జరుపుతుండడం గిరిజన ప్రాంతాల్లో పనిచేసే ఉద్యోగులకు రావలసిన న్యాయమైన అలవెన్సులు ఉత్తర్వులు విడుదల చేయకుండా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే అవకాశం ఉన్న నూతన పెన్షన్ విధానంతో ఉద్యోగుల ధర్నా చేస్తున్నారని అన్నారు. పాఠశాలలో తరగతుల విద్యార్థులు ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడితో సతమతం అవుతున్నారన్నారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు పిల్లల సంఖ్య తో నిమిత్తం లేకుండా సెప్టెంబర్ 1 నుండి ప్రత్యక్ష తరగతులు ప్రారంభించడం టి పి టి ఎఫ్ పోరాట ఫలితమేనని అన్నారు. పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను, విద్యావలంటీర్లను నియమించాలని దీర్ఘకాలికంగా ఉన్న పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, కవిత, యోగానంద, సైదులు భాష, విష్ణువర్ధన్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, ఐలయ్య, రమేష్, ఉపేందర్, మల్లికార్జున్, సత్యం, మంజు భార్గవి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకట్రాంనర్సయ్య, బాలాజీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీలు వేయాలి



చెన్నారావుపేట–నేటిధాత్రి:చెన్నారావు పేట మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులకు యూత్ కాంగ్రెస్ మరియు మహిళ కాంగ్రెస్ కార్యకర్తలకు విజ్ఞప్తి . మన ప్రియతమ నాయకులు ఏఐసీసీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం మరియు అన్ని గ్రామాలలో నూతన కమిటీలను వేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి మరియు పార్టీ ముఖ్య నాయకులు చేస్తున్నాం..ఇట్టి కమిటీ లను త్వరగా నూతన కమిటి ఎన్నికల పూర్తి చేసి సెప్టెంబర్ 2021 పరిశీలకులుగా వెళ్లి నూతన సాయంత్రం లోగా కాంగ్రెస్ పార్టీ కమిటీని మండల పార్టీ మండలకార్యాలయానికి కార్యాలయానికి ఎం.ఎ పంపించాల్సిందిగా కోరుచున్నాం..గ్రామాల్లో నూతన కమీటీ ల బాధ్యత ంచవల్సిందిగా భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంపిటీసీలు గ్రామ సర్పంచులు కోరారు

## పింగళి డిగ్రీ కళాశాలలో పేరెంట్స్ మీట్



వద్దేపల్లి, నేటిదాత్రి వద్దేపల్లిలోని పింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం వారు ప్రిన్సిపల్ డాక్టర్ రాజా రెడ్డి అధ్యక్షతన పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. గత సంవత్సరం కళాశాలలో నిర్వహించిన విద్యా కార్యక్రమాలను, విద్యార్థులు వివిధ రంగాలలో రాణించిన ప్రతిభను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ పింగళి మహిళా కళాశాల స్వయం ప్రతిపత్తి హోదా కోసం ప్రయత్నాలు చేస్తున్నాదని, విద్యా నాణ్యతను మెరుగుపరచడానికి తల్లిదండ్రులు ఇచ్చే సలహాలు, సూచనలు స్వీకరిస్తామని వాటిని పరిగణలోకి తీసుకొని రాబోయే విద్యా సంవత్సరంలో విద్యా సంబంధిత కార్యక్రమాల రూపకల్పనలో పొందుపరుస్తామని, సెప్టెంబర్లో విద్యార్థులను విధిగా కళాశాలకు పంపించాలని కోరారు. కోవిద్ నియమ నిబంధనలకు అనుగుణంగా కళాశాలలో బోధన జరుగుతుందని అన్నారు. సెమిస్టర్ విధానంలో విద్యార్థులు అలర్ట్ గా ఉండి అనుభవమైన అధ్యాపకుల ద్వారా బోధన, ప్రయోగశాలల పరిజ్ఞానాన్ని పొంది ఎన్ఎన్ ఎన్ లాంటి సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు. తల్లి దండ్రులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను సెమిస్టర్ ఒకసారి నిర్వహించాలని ప్రాంగణ నియామకాలు చేపట్టి ఎక్కువ మొత్తంలో విద్యార్థులకు అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జి రజిత, బి .శిరీష లైబ్రేరియన్ బి జగదీష్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## నిద్ర మత్తు లో ఎక్సైజ్ అధికారులు



నల్లబెల్లి–నేటిధాత్రి:రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మద్యం ఎమ్మార్పీ ధర కంటే తమకు ఇష్టం వచ్చినట్లు ఎక్కువ ధరకు అమ్ముతున్న వారిపై సంబంధించిన జిల్లా అధికారులు చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కొర్నెల్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విధించిన ఎమ్మార్పి ధరల కంటే లాభార్జన ధ్యేయంగా వైన్ షాప్ యజమానులు ఇష్టానుసారం యదేచ్ఛగా మద్యాన్ని విక్రయిస్తున్నారు ఎక్సైజ్ అధికారులకు ప్రతి నెలా వారి మామూలు వారికి ముట్ట జెప్పడంతో ఎక్సైజ్ అధికారులు పర్యవేక్షణకు రాకపోవడం వల్ల మద్యం దుకాణాలు( బ్రాండి షాపులు) బెల్టుషాపులు తమకు ఇష్టం వచ్చినట్లు అధిక ధరలకు అమ్ముతున్నారని వైన్ షాప్ లో దొరకని బ్రాండ్ బెల్టుషాపులో అన్ని సౌకర్యాలతో వెసులుబాటు చేసి అధిక ధరలకు అమ్ముతూ మద్యం ప్రియుల జేబులకు చిల్లు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఎక్సైజ్ అధికారులు మామూళు తీసుకోక పోతే ఎందుకు వైన్స్ షాప్ లను పర్యవేక్షణ చేయడం లేదని ప్రశ్నించారు? అధిక ధరలకు అమ్ముతున్నా వారిపై చర్యలు తీసుకోవడంలో శాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇదే అదునుగా భావించి గ్రామాలలో ఒక బాటిల్ కు (క్వటర్) కు 50 నుండి 80 రూపాయల వరకు అదనంగా అమ్ముతు సామాన్య ప్రజల జేబులను గుల్ల చేస్తున్నారు ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు నిద్ర మత్తును వీడాలని, ప్రభుత్వానికి, సంబంధిత జిల్లా అధికారులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ప్రభుత్వం విధించిన ఎమ్మార్పి ధరల కంటే అధిక ధరలకు అమ్ముతున్నా వారిపై కేసులు నమోదు చేసి చట్ట రిత్య చర్యలు తీసుకోని వారి లైసెన్సును రద్దు చేయాలని లేనిపక్షంలో పలు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అధికారులను డిమాండ్ చేశారు ..

## ప్రజలను భాగస్వామ్యులను చేయాలి



పథకం పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికార యంత్రాంగం కృషి చేయాలని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సమావేశ హాలును జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ, జిల్లా కలెక్టర్ భారతి హొళికెరి, జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, శాసన మండలి సభ్యులు పురాణం సతీష్, మంచిర్యాల, బెల్లంపల్లి శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, ట్రైనీ కలెక్టర్ ప్రతిభా సింగ్లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలను పారదర్శకంగా అమలు చేస్తూ అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎం.ఎల్.ఎ., ఎం.పి., సింగరేణి నిధుల నుండి 4 కోట్ల రూపాయలతో జిల్లాలో అన్ని మహిళా సంఘాలకు భవనాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో వివిధ రకాల అభివృద్ధి పనులను 9 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి పనులను ఈ కమిటీల ద్వారా ప్రజలకు తెలిసేలా అన్ని సంఘాలలో సి.ఎ.లు, సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని పనుల సంబంధిత కార్యచరణ రూపొందించుకొని ప్రణాళికబద్ధంగా పనులు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యులను చేయాలని, ఆశ, అంగన్వాడీ, రేషన్ డీలర్లు అందరితో సమావేశం ఏర్పాటు చేయాలని, అధికారులు ప్రజలకు జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జరిగిన ప్రతి పనికి సంబంధించిన నివేదిక ప్రతి జిల్లా పరిషత్ సమావేశంలో అందరికి తెలియజేయాలని, ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

## మొక్కలు నాటిన జడ్పీ ఛైర్పర్సన్



శాయంపేట, నేటిధాత్రి: రాబోయే తరాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో జీవించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలనివరంగల్ జడ్పీ ఛైర్పర్సన్ గండ్ర జ్యోతిఅన్నారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో నిర్మించిన స్మశాన వాటికలో 1000 మొక్కలు నాటే కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ ఛైర్పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొని అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హరితాహారం కార్యక్రమమును ప్రారంభించి, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి తెలంగాణను ఆకుపచ్చ తెలంగాణగా మార్చారనిఅన్నారు. దీని వల్ల అటవీ సంపద పెరగడంతో పాటుఅధికంగా వర్షాలు పడుతున్నాయని, కాలుష్యం కూడా తగ్గుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటిన వాటిని సంరక్షించాలి అని అన్నారు.త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపడతాం గండ్ర జ్యోతిశాయంపేటలో మంజూరు అయిన 455 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులను త్వరలో ప్రారంభం కానున్నాయని జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలోపరకాల రూరల్ సిఐ టి. రమేష్ కుమార్, శాయంపేట ఎస్ఐ ప్రవీణ్కుమార్, ఎంపీపీ తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మనోహర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుమలతరమణారెడ్డి, వైస్ ఎంపీపీ లత లక్ష్మారెడ్డి, ఏఎంసిమాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ తిరుపతి, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ ఆదిరెడ్డి, ఉప సర్పంచ్ మెరే శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు వేణు, పోలీస్సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘంసభ్యులు, గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రచార ఆర్భాటాలతో పబ్బం గడుపుకుంటున్న పాలకులు




నర్సంపేట, నేటిధాత్రి : ఓట్లు సీట్లు అధికారమే పరమావధిగా పనిచేస్తున్న పాలకుల ప్రచార ఆర్భాటాలతో పేద మధ్యతరగతి ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని ప్రజా ఉద్యమాలే ప్రజాసమస్యల పరిష్కారం చూపుతామని ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. పార్టీ ముఖ్యకార్యకర్తల జిల్లా స్థాయి సమావేశం కేశెట్టి సదానందం అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ ప్రభుత్వరంగ సంస్థలను ఆస్తులను తాకట్టు పెట్టి ఇంకోవైపు నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతూపెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ విద్య వైద్యం నిరుద్యోగం కనీస వసతుల కల్పన మర్చిపోయి ఓట్లు సీట్లు అధికారం లక్ష్యంతో పాలన సాగిస్తున్నారని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రశ్నిస్తే నిర్బంధాన్ని ప్రయోగించి అక్రమ కేసుల్లో పెట్టడం దోపిడీ పాలకులు అలవాటుగా మారిందని చరిత్రలో ఉద్యమాలను అణచి వేసిన ఏ పాలన మనుగడ సాధించలేదని మోడీ కేసీఆర్ ప్రభుత్వాలకు సైతం అదే గతి పడుతుందని హెచ్చరించారు. కష్టజీవుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ప్రజా పోరాటాల నిర్వహించడమే ఏకైక మార్గమని అందుకు కార్యకర్తలు ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్రెడ్డి లకు ఘనంగా నివాళులర్పించారు వారి ఆశయ సాధన కోసం ఉద్యమ స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్తామని ప్రతినబూనారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంభ బాబురావు, సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య, డివిజన్ సహాయ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ ,వివిధ మండలాల నాయకులు జన్ను రమేష్, మార్త నాగరాజు, గీసపాక కొమురయ్య, ఒంటేరు రాజు, వేంది రాజు, వంశీ, హేమేంద్ర, గ్లోరీ అనిల్, పున్నమి సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఐసి ఐసి ఐ ఎ టి యంలో చోరీ




హైదర్ నగర్ హనుమాన్ టెంపుల్ పక్కన ఉన్న ఐ సి ఐ సి ఐ బ్యాంకు ఏటీఎంలో చోరీకి యత్నం"జరిగింది అప్పటికప్పుడు సంఘటనలోని విషయం తెలుసుకున్న పోలీసులు ఐసిఐసిఐ ఎటిఎం వద్దకు చేరిన పోలీసులు వివరాలు తెలుసుకుంటున్న దృశ్యం. కుకట్పల్లి నేటిదాత్రి న్యూస్ ప్రతినిధి

## మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్



కొడకండ్ల: (జనగామ) నేటిధాత్రి, మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన తహసిల్దార్ రవిచంద్రారెడ్డిని కొడకండ్ల గ్రామ సర్పంచ్ పసునూరి మధుసూదన్,ఉపసర్పంచ్బోయిని రవేష్,గ్రామకార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యుడు కుంచం హరీష్ తాసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానం చేసి స్వాగతం పలికారు.

నేటిధాత్రి

# బంజరులో అక్రమకట్టడాలకు సిద్ధంగా ఉన్నా రెండు వందల ప్లాట్లు

- ప్లాట్లు కబ్జా వాటిలో కట్టడాల నిర్మాణంకు కలెక్షన్ టీం ఏ పూర్తి మద్దతు..?
- ఆరు వందల బంజర్ లో రెండు వందల ప్లాట్లు ఏర్పాటు చేసుకొని కబ్జా, ఇక అక్రమకట్టడాల ఆలస్యం.
- ఇప్పటికే 300 అక్రమ కట్టడాల నిర్మాణం కబ్జాకు లో 200 ప్లాట్లు.
- బంజర్ లోని మిగిలిన స్థలాన్ని రెవెన్యూ అధీనంలో తీసుకునుటకు వెనుకడుగు ఎందుకు,
- జిల్లాకలెక్టర్ బంజర లోని ఖాళీ స్థలాలను స్వాధీనము కొరకు ఆదేశించాలి : గ్రామప్రజలు .



**మహాదేవపూర్,నేటిధాత్రి:** బంజర లోని అక్రమ కట్టడాల తో పాటు పెద్ద మొత్తంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని నిర్మించబడుతున్న కట్టడాలను పంచాయతీ మరియు రెవెన్యూ శాఖ చర్యలు తీసుకోకపోవడం రెచ్చిపోయిన అక్రమార్కులు పెద్ద ఎత్తున భవనాలను నిర్మిస్తున్న విషయం తెలిసిందే అయినప్పటికీ బంజరు లో అక్రమ నిర్మాణాలు ఆగకుండా కొనసాగించేందుకు సర్వేనెంబర్ 600 ప్రభుత్వ బంజరు భూమిలో మరో 200 ల ప్లాట్లను ఏర్పాటు చేసి కబ్జా చేసుకోవడం జరిగింది. బంజరు లో కబ్జా చేసుకున్న రెండు వందల ప్లాట్లు త్వరలో లో అక్రమ నిర్మాణం తో పాటు లక్షల రూపాయలు విక్రయించేందుకు అక్రమార్కులు సన్నాహాలు మొదలు పెట్టడం జరిగింది. మహాదేవపూర్ మండల కేంద్రం నుండి వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న 600 సర్వేనెంబర్ లో ని బంజరు భూమిలో ఇప్పటికే 300 ఇండ్లు అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరిగింది సర్వేనెంబర్ లో ని మిగతా భూమి అక్రమార్కులు ముందుగానే గుర్తించి ఒక గుంట నుండి మూడు గంటల వరకు అలాగే మరి కొందరు నాలుగు గంటల నుండి 10 గంటల వరకు ఆక్రమించుకుని ప్రభుత్వ భూమిని దర్జాగా సొంత భూమి మీద సిమెంట్ పోల్ లతో హద్దులను వేసుకోవడం జరిగింది.

## బంజరు లో అక్రమకట్టడాల కు సిద్ధంగా ఉన్నా రెండు వందల ప్లాట్లు.

మండల కేంద్రంలోని 600 బంజరు భూమిలో 174 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండదా వాటిలో ఇప్పటివరకు మూడు వందల భవనాల భూమిని ఆక్రమించుకుని పెద్ద ఎత్తున అక్రమ కట్టడాలు నిర్మించినప్పటికీ బంజరు లో మిగిలి ఉన్న 70 ఎకరాల భూమి పలువురు రాజకీయ నాయకులు మండలానికి సంబంధించిన ఇతర గ్రామాల వారు ఇప్పటికీ ఆక్రమించుకొని కొందరు ఇతర జిల్లాల కు సంబంధించిన వ్యక్తులకు విక్రయించడం జరిగిందని తెలుస్తుంది. బంజర లోని మిగిలిన 70 ఎకరాలు అక్రమార్కులు ఆక్రమించుకున్న భూమికి హద్దులు వేసుకొని అక్రమకట్టడాల కు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది వ్యక్తులు కొనుగోలు చేసిన భూమి సైతం మరికొద్ది రోజుల్లో వారు కూడా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు చేపట్టే అందుకు సిద్ధం కావడం జరుగుతుంది.

## ప్లాట్లు కబ్జా వాటిలో కట్టడాలను నిర్మాణం కు కలెక్షన్ టీం పూర్తి మద్దతు..?

600 బంజర లో ఇప్పటివరకు పంచాయతీ చట్టానికి విరుద్ధంగా గా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని వందల అక్రమ కట్టడాలను పెద్ద ఎత్తున నిర్మించినప్పటికీ అక్రమ నిర్మాణాలకు సహకారం అందిస్తున్న కలెక్షన్ టీం పెద్ద మొత్తంలో ముడుపులు అందుకున్న తర్వాత నిర్మాణాలకు సహకరించడం జరుగుతుందని మండలంలో ఇప్పటి వరకే పెద్దఎత్తున చర్చలు జరుగుతున్నాయి. కలెక్షన్ టీం బంజర లో ప్రతి అక్రమకట్టడాల కు పిల్లర్ కు పదివేల రూపాయలు వసూలు చేస్తుందని గత కొద్ది రోజుల క్రితం మండల ప్రజలు పెద్ద ఎత్తున చర్చలు జరగడం అక్రమ నిర్మాణాలకు సంబంధించిన ఈ విషయంలో రోజుకు ఒక కొత్త విషయం బయటికి రావడం మండలంలో బంజరు భూమి అక్రమ నిర్మాణానికి గురైన విషయం జిల్లా వ్యాప్తంగా చర్చలోకి వచ్చింది. ఇదే క్రమంలో మరో కొత్త విషయం బయటికి రావడం మరింత సందేహాన్ని కలిగిస్తుంది బంజర లోని ఖాళీ స్థలంలో పలువురు రాజకీయ నాయకులు మండలానికి సంబంధించిన ఇతర గ్రామానికి చెందిన వ్యక్తులు అలాగే ఇతర జిల్లాలకు సంబంధించిన వారు కూడా బంజరు లో పెద్ద ఎత్తున ప్లాట్లు కొనుగోలు చేయడం జరిగిందని అలాగే మరికొందరు ప్లాట్లను ఆక్రమించుకొని ఇరవై ఐదు లక్షల రూపాయలకు గంట చొప్పున విక్రయించడం జరిగింది అక్రమ నిర్మాణాల కే కాకుండా బంజరు లో మిగిలి ఉన్న 70 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా అమర్చుకుని ఆక్రమించుకోవడం అలాగే విక్రయించడం వెనుక కలెక్షన్ టీం ది కీలక పాత్ర పోషిస్తుందని మండల కేంద్రంలో పెద్ద ఎత్తున చర్చలు కొనసాగుతున్నాయి.

## ఆరు వందల బంజర్ లో రెండు వందల ప్లాట్లు ఏర్పాటు చేసుకొని కబ్జా , ఇక అక్రమకట్టడాల ఆలస్యం.

## ఇప్పటికే 300 అక్రమ కట్టడాల నిర్మాణం కబ్జాకు లో 200 ప్లాట్లు.:

మండల కేంద్రంలో ప్రధాన రహదారి వైపు వెళ్లే ఇరువైపులా ఉన్న 600 బంజరు భూమిలో ఇప్పటికే పంచాయతీ చట్టానికి తుంగలో తొక్కి పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు చేపట్టి లక్షల రూపాల ప్రభుత్వ భూమిని కాజేసి ఒకవైపు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ అక్రమార్కులు ప్రభుత్వ భూమిని ఇష్టం వచ్చినట్టు విక్రయించి లక్షల రూపాయలు సొమ్ము చేసుకోవడం జరిగింది. బంజరు లో ఇప్పటివరకు వంద ఎకరాల్లో అక్రమ కట్టడాలు నిర్మించినప్పటికీ మిగిలి ఉన్న 70 ఎకరాల ను సైతం అక్రమార్కులు వదిలిపెట్టకుండా దర్జాగా కబ్జా చేసుకొని తాతల ముత్తాతల నుండి వచ్చిన విరాసత్ భూమిలా సిమెంట్ స్తంభాలతో హద్దులను వేసుకోవడం బంజరు భూమిలో ఖాళీ ఉన్న భూమి ఎటు చూసినా కొందరు ఒక గుంట నుండి మొదలుకొని పది గంటల వరకు ఆక్రమించుకుని హద్దులతో దర్శనం ఇవ్వడం జరుగుతుంది. బంజరు లో మిగిలిన 74 ఎకరాల ప్రభుత్వ భూమిలో రెవెన్యూ నిర్లక్ష్యం వలన మరికొద్ది రోజుల్లో పెద్ద మొత్తంలో అక్రమకట్టడాల తో దర్శనం ఇచ్చేటందుకు సిద్ధ పడుతున్నాయి.

## బంజర్ లోని మిగిలిన స్థలాన్ని రెవెన్యూ అధీనం లో తీసుకునుటకు వెనుకడుగు ఎందుకు,జిల్లాకలెక్టర్ బంజర లోని ఖాళీ స్థలాలను స్వాధీనము కొరకు ఆదేశించాలిలి ప్రజలు :-

మండల కేంద్రంలోని 600 బంజరు భూమిలో పెద్ద మొత్తంలో ఆక్రమణకు గురై అక్రమ కట్టడాల కు విక్రయించి అక్రమార్కులు కోట్ల రూపాయలు సొమ్ము చేసుకోవడం జరిగింది మరోవైపు అక్రమంగా కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిలో పంచాయతీ చట్టం అనుమతి లేకుండానే పెద్ద ఎత్తున అక్రమ కట్టడాలను నిర్మించి పంచాయతీ చట్టాన్ని ససేమిరా అంటూ ప్రభుత్వ ఖజానాకు భారీ ఎత్తున గండి కొట్టడం జరిగింది. ఇదిలా ఉండగా బంజరు భూమి లో ఇప్పటికే వంద ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురై మరో 70 ఎకరాలు అక్రమార్కులు రాజకీయ నాయకులు ఆక్రమించుకుని ఇతర ప్రాంతాల వారికి విక్రయాలు జరిపినప్పటికీ మిగిలిన 70 ఎకరాల బంజరు భూమిలో నిర్మాణాలు ఇప్పటివరకు చేపట్టలేదు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కాకుండా ఉండేందుకు వాటిని ఆక్రమించుకున్న వారిపై రెవిన్యూ శాఖ చర్యలు తీసుకొని అక్రమార్కులు వేసిన హద్దులను తొలగించి ప్లాట్ వద్ద ఇది ప్రభుత్వ భూమి అని సూచిస్తూ ఒక బోర్డులు ఏర్పాటు చేసేలా రెవిన్యూ శాఖ చర్యలు తీసుకోవాలి కానీ బంజరు భూమి లో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని పెద్ద ఎత్తున వరుస వార్తా కథనాలు వస్తున్నప్పటికీ రెవెన్యూ శాఖ ఖాళీ స్థలాన్ని తమ స్వాధీనంలోకి తీసుకోకపోవడం పై మండల ప్రజల్లో ఎన్నో ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 70 ఎకరాల ఖాళీ స్థలం ఉన్నప్పటికీ రెవెన్యూ శాఖ తమ ఆధీనంలో తీసుకోకపోవడం వెనుక కారణం ఏమిటో అని రెవెన్యూ అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య విచారించి బంజరు లో మిగిలి ఉన్న 70 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వ పథకాలకు ప్రభుత్వ కార్యాలయాలకు ఫిదా బడుగు బలహీన ప్రజలకు ప్రభుత్వ ఆదేశానుసారం వారి అవసరం నిత్యం ఉపయోగపడే అందుకు వీలుంటుందని జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి పెద్ద మొత్తంలో మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని మండల కేంద్ర ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# ప్రజా సంగ్రామ యాత్ర" సభలో పాల్గొన్న కార్పొరేటర్



**శేరిలింగంపల్లి,నేటిధాత్రి :** బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, బండి సంజయ్ కుమార్ తలపెట్టిన "ప్రజా సంగ్రామ యాత్ర" పాతబస్తీలోని శ్రీ భాగ్యలక్ష్మి ఆలయం నుంచి ప్రారంభ సభలో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి . పాతబస్తీలోని భాగ్యలక్ష్మి అమ్మవారిని సందర్శించిన అనంతరం ప్రజా సంగ్రామ యాత్ర పేరిట చేపట్టిన పాదయాత్రను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో విశ్వాసం, ఆత్మస్థైర్యం కల్పించేందుకే ప్రజా సంగ్రామ యాత్ర చేపడుతున్నట్లు అన్నారు. రాష్ట్రంలో రాజకీయ మార్పునకు ఈ యాత్ర వేదిక కానుందని చెప్పారు. "తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1400 మంది బలిదానాలు చేశారు. అమరుల ఆకాంక్షలకు, ఆశయాలకు భిన్నంగా రాష్ట్రంలో ఒక్క కుటుంబమే పాలన సాగిస్తోంది. సీఎం కేసీఆర్ హయాంలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు. మాటలతో మభ్యపెడుతూ కేసీఆర్ పబ్బం గడుపుతున్నారు. రైతులందరికీ ఉచిత యూరియా ఇస్తానని చెప్పి రైతులను మోసం చేశారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి అంటూ నిరుద్యోగ యువకులను మోసగించారు. ఏడెనిమిది ఏళ్లు దాటినా ఇంత వరకు వాటి గురించి పట్టించుకోలేదు. దళితులకు మూడెకరాల భూమి, దళితుడిని సీఎం చేస్తానన్న హామీని సీఎం కేసీఆర్.. అటకెక్కించారు. 'దళిత బంధు' పేరుతో దళితులను.. గొర్రెలు, బర్రెలంటూ బీసీలను వంచిస్తున్నారు" అని బండి సంజయ్ అన్నారు. ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణను ఆత్మహత్యల తెలంగాణంగా మార్చారని దుయ్యబట్టారు. పాతబస్తీలో ఉన్న ఎంఐఎం ఆగడాలను తట్టుకుని హిందువులు జీవిస్తున్నారని, పాతబస్తీని ఇదివరకే వదిలి వెళ్లిన హిందువులంతా తిరిగి రావాలని సంజయ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్ , శేరిలింగంపల్లి డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ కంచర్ల ఎల్లేష్ , చందానగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ కసిరెడ్డి సింధు రఘునాథ్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శి వరలక్ష్మి ధీరజ్ , రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్ , గచ్చిబౌలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తిరుపతి , మహిళా మోర్చా అధ్యక్షురాలు చిలుకూరి మహేశ్వరి , సీనియర్ నాయకులు, వెంకటేష్ గౌడ్ , కసిరెడ్డి రఘునాథ్ రెడ్డి , అరుణ్ గౌడ్, శివ సింగ్ , శ్రీనివాస్ ,హరీష్ శంకర్ యాదవ్ ,కిషన్ గౌలి,సుబ్రమణ్యం ప్రకాష్ ,రంగస్వామి, శ్రీను,రాజు, క్రాంతి, నర్సింగ్ రావు బిజెపి నాయకులు ,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



**శేరిలింగంపల్లి,నేటిధాత్రి:** అభివృ ద్ధి పనులను నాణ్యత ప్రమాణా లతో చేపట్టాలని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరే టర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ రోడ్ నెం 3 లో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన స్థానికు లతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నియోజకవర్గంలో శేరిలిం గంపల్లి డివిజన్ ను అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నానని అన్నారు. పనులను నాణ్యత ప్రమాణాలతో చెప్పటి సకాలంలో పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో గోపినగర్ బస్తీ కమిటీ అధ్యక్షుడు గోపాల్ యాదవ్, గణపురం రవీందర్, సత్యం, సుధాకర్ రెడ్డి, రామచందర్, వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

# అండగా నిలిచిన డాక్టర్ గోగుల రాణా



**నెక్కొండ,నేటిధాత్రి:** మండలంలోని దీక్షకుంట గ్రామానికి చెందిన తోర్ర రఘునమ్మ(50) గత వారం రోజుల క్రితం నెక్కొండ నుండి సూరత్ కు రైలు మార్గం ద్వారా వెళ్తుండగా మార్గంమధ్యలో హార్ట్ టాక్ తో మరణించగా రమణమ్మ ది అత్యంత నిరుపేద కుటుంబం కావడంతో తన మిత్రులతో సమాచారం తెలుసుకున్న నర్సంపేట యువ నాయకుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మృతురాలి కుటుంబానికి తన మిత్ర బృందం ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చేయగా దశదిన కర్మ కోసం క్వింటా బియ్యం ని మృతురాలి కుమారుడు తోర్ర రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుమారుడు తొర్ర రాజు డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి కి మరియు మిత్రబృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్కూరి నరేందర్ రెడ్డి, కారు కర్ణాకర్, ఓంకార్, సూరయ్య, తదితరులు, పాల్గొన్నారు.

# యువకులకు వివిధ స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ

**సుబేదారి( హనుమకొండ జిల్లా) నేటిధాత్రి:** ఉమ్మడి వరంగల్ జిల్లా లోని వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం కార్యాలయ భవనం ములుగు రోడ్డు ,వరంగల్ నందు రెండు బ్యాచ్ లు విజయవంతంగా శిక్షణ పొందిన విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా వివిధ కోర్సులలో డిస్టింక్షన్ మరియు మొదటి తరగతులుగా పాస్ అయ్యారు . నిరుద్యోగ యువతీ ,యువకులకు శిక్షణ నిమిత్తం ఈ క్రింద తెలుపబడిన స్వయం ఉపాధి కోర్సులలో వృత్తి నైపుణ్య శిక్షణ అతి తక్కువ ఫీజుతో శిక్షణ ఇవ్వబడును .ఫ్యాషన్ డిజైనింగ్ మరియు టైలరింగ్, మగ్గం వర్క్ ,బ్యూటీ పార్లర్ ,ఎం ఎస్ ఆఫీస్ కోర్స్, కంప్యూటర్ మరియు ఎయిర్ కండిషనర్, మొబైల్ సర్వీసింగ్ ,సీసీటీవీ మరియు సర్వీసింగ్ డొమెస్టిక్ ఎలక్ట్రీషియన్ శిక్షణ ఇవ్వబడును. మూడు నెలల కోర్స్ ,కనీస విద్యార్హత పదవ తరగతి పాసై ఉండాలి. తేదీ 16. 8 .2021 సోమవారం నుండి తిరిగి శిక్షణ తరగతులు ప్రారంభించడం జరిగిందని, ప్రతి పది నిమిషాలలో అడ్మిషన్లు స్వీకరించబడునని, ఆసక్తిగల యువతీయువకులు అడ్మిషన్ల కొరకు ఉదయం. 10:30 నుండి సాయంత్రం 5 లోపు ఆఫీస్ వెళ్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ములుగు రోడ్డు నందు విద్యార్హత, ఆధార్ కార్డు ,కులం, 5పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 8686731728 మొబైల్ నెంబర్ కు సంప్రదించాలన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి

## జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్



**సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిధాత్రి:** శనివారం వరంగల్ అర్బన్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి చైర్మన్ అధ్యక్షత వహించారు. సర్వసభ్య సమావేశంలో జిల్లా అధికారులు తమ తమ శాఖల ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు తమ సమస్యలను చైర్మెన్ దృష్టికి తీసుకువచ్చారు. సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు అధికారులు జవాబులు ఇచ్చా రు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలు పునఃప్రారంభం అయిన దృష్ట్యా అన్ని పాఠశాలల్లో కోవిడ్ నిబంధనలు పాటించాలనీ,శానిటైజర్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. పిల్లలు, ఉపాధ్యాయులు ఆరోగ్యం పై తగిన శ్రద్ధ వహించాలని అన్నారు. వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగిన చర్యలు చేపట్టలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ వెంకటేశ్వరరావు, జెడి అగ్రికల్చర్ ఉషాదయల్, డీఈవో నారాయణరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు జెడ్పీటీసీలు, ఎంపీపీలు ,తదితరులు పాల్గొన్నారు.

# దళితగిరిజన దండోరా కార్యక్రమానికి మద్దతుగాయువజన కాంగ్రెస్ నాయకులు



**కూకట్పల్లి,నేటిధాత్రి:** తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్య క్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న దళిత గిరిజన దండోరా కార్యక్రమానికి మద్దతుగా కూకట్పల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు అధ్యక్షుడు అరవింద్ కిషోర్ నాయుడు, సునీల్ కుమార్ యాదవ్, రాఘువేందర్ యాదవ్ ఆధ్వర్యంలో 28 ఆగస్టు 2021 న కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని అంబేత్కర్ విగ్రహం వద్ద ఒకరోజు దళిత గిరిజన సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరే టర్ గొట్టిముక్కల వెంగళరావు, బీ బ్లాక్ అధ్యక్షుడు గోపి శెట్టి రాఘవేంద్ర, ఎన్ఎస్ యుఐ స్టేట్ జెనరల్ సెక్రెటరీ సయిద్ మిస్బా, 121 కూకట్పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మేకల రమేష్, అరవింద్రెడ్డి, ప్రవీణ్ కుమార్, గణేష్ మధు గౌడ్, కృష్ణ రాజ్ పుత్, హుస్సేన్, జహింగిర్, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్స్‌యూ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరుల పాల్గొన్నారు.

# పాఠశాలల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



- మట్టేవాడ ప్రభుత్వ పాఠశాలలో క్షేత్ర స్థాయి పరిశీలన..
- బల్దియా మేయర్ గుండు సుధారాణి

**వరంగల్, నేటిధాత్రి:** పాఠశాలల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని బల్దియా మేయర్ గుండు సుధా రాణి అభిప్రాయప డ్డారు. శనివారం బల్దియా పరిధి 24 వ డివిజన్ లో గల మట్టేవాడ ప్రభుత్వ పాఠశాల ను మేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో సెప్టెంబర్ 1 నుండి పాఠశాలలు ప్రారంభించాలన్న ప్రభుత్వ ఆదేశం మేరకు సుమారు 18 నెలల అనంతరం పాఠశాలలు ప్రారంభి స్తున్న దరిమిలా అన్ని తరగతి గదులు శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, పాఠశాల ఆవరణలో గల పిచ్చి మొక్కలు, పొదలను జెసి బి, దోజర్ యంత్రా లతో తొలగిం చాలన్నారు. పాఠశాలలు ప్రారం భానికి ఒక రోజు ముందు అనగా ఈ నెల 31 న సోడియం హైపో క్లోరైడ్ ద్రావణం పిచికారీ చేయాలని సానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. మట్టేవాడ పాఠశాలలో గల వాటర్ ట్యాంక్ ప్రధాన పైప్ లైన్ కు మరమ్మ త్తులు జరిగిన నేపథ్యంలో ఏర్పడిన గుంతను వెంటనే పూడ్చాలని, బురద లేకుండా డస్ట్ వేయాలని, మిషన్ భగీరథ కు సంబంధించిన పెండింగ్ పనులు పూర్తయ్యేలా చూడాలని డి.ఈ.ని ఆదేశించారు. తరగతి గదులను పూర్తి శుభ్రం చేయడం జరిగిందని చెత్త తరలింపు 2 రోజుల్లో పూర్తి చేసి, మొత్తం గదులను సాని టైజేషన్ చేస్తామని ఎస్.ఐ. ఈ సందర్భం గా మేయర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ రమా తేజస్వి శిరీష్, డి.ఈ. రవి కుమార్,ఏ. ఈ. రంజిత్,ఎస్.ఐ. శ్యామ్ రాజ్,జవాన్ రవి స్థానిక డివిజన్ వాసులు తోట హరీష్, శివరాజ్, రబ్బానీ, అజిమ్, సద్దాం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# 1వార్డు సభ్యులు టిఆర్ఎస్‌లో చేరిక



**చెన్నారావు పేట,నేటిధాత్రి:** నర్సంపేట మండలం పాతమగ్ధుంపురం గ్రామం కాంగ్రెస్ పార్టీ నుండి 1 వ వార్డు నెంబర్ సుంకరి మమత రాజు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అలువల స్వామి మరియు గోపాగాని రాజ్ కుమార్ లు పాత మగ్ధుంపురం గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా టీఆరెస్ పార్టీ లో చేరిక ఈకార్యక్రమంలోగ్రామ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ బషీర్ మరియు గ్రామ పార్టీ కార్యదర్శి పోలేపల్లి రమేష్, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు నంపెల్లి మల్లయ్య,ననుమసా రాములు తదితరులు పాల్గొన్నారు

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999